GOLKONDA PATRIKA
Hyderabad Dn.

సంపుటి 9 ... సంచిక 222
పేజీలు 4 ... వెల 0-1-0
హైద్రాబాద్ ... సోమవారం
10—9—1956

తెలంగాణా జాతీయ దిన పత్రిక

Estd 1925 RegH45

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ.

కర్షకుల మూర్ఖులు: నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, సెప్టెం 9.—ప్రధాని నెహ్రూ నేడు తనను కలవ వచ్చిన 400 మంది బీహారు కర్షకులతో మాట్లాడుతూ, దేశములోని ఇతర ప్రాంతంనుండి మరో ప్రాంతానికి కర్షకులు, కళాకారులు, తదితరులు వెళ్ళి ఆయా ప్రాంతాల పరిస్థితుల్ని పరిశీలించడం అవసరమన్నారు. దీని వలన అభివృద్ధి ప్రాజక్టుల్ని చూడటమేగాక, ఇతరుల సంస్కృతి, అలవాట్లు, జీవితవిధానం తెలుస్తుందనగా దృక్పథం విశాలమౌతుందని నెహ్రూ అన్నారు. ద్వితీయ ప్రణాళిక తరువాత ఎన్నో కంచనర్ష ప్రణాళికలు అభివృద్ధిపథంలో తోడ్పడుతాయన్నారు.

కార్మికుల సమ్మె ప్రారంభమైనా యిబ్బందిలేకుండా వేరేఏర్పాట్లు

పాకిస్తాన్ ప్రధాని త్యాగానికి మహ్మదలీ రాజీనామా

ముస్లింలీగ్‌తోగూడా సంబంధాలతెగద్రెంపు

కరాచీ, సెప్టెం 9

పాకిస్తాన్ ప్రధాని మహ్మదలీ నిన్న రాజీనామా ఇచ్చాడు. ఈతను ముస్లింలీగ్ పార్టీసభ్యత్వానికి గూడా రాజీనామా ఇచ్చాడు.

పాకిస్తాన్ అధ్యక్షుడు ఇస్కిందర్ మిర్జాలో సంప్రదించిన తర్వాత తన రాజీనామాను మహమదలీ వెల్లడి చేశాడు. రాజీనామా కారణాలను వివరిస్తూ ఒక సుదీర్ఘ ప్రకటనను గూడా చేశాడు.

మహమదలీ, కొందరు ముస్లింలీగ్ సభ్యులు తనకు వ్యతిరేకంగా అపకీర్తిపాలు చేయుటకై ఉద్యమాన్ని ప్రారంభించడంవల్ల ముస్లింలీగ్ సభ్యత్వానికి తాను రాజీనామా ఇవ్వడమైనదని తెలిపాడు- ముస్లింలీగ్‌తో సంబంధాన్ని వదలుకొనడం తనకు కాలా బాధను కలిగిస్తున్నదని అన్నాడు.

పాకిస్తాన్ అధ్యక్షులు జనరల్ ఇస్కిందర్ మిర్జా మహ్మదలీ రాజీనామాను ఇంకా అంగీకరింపవలసి ఉన్నది- తన పార్టీవారు పిలువడంపై అవామీలీగ్ నాయకుడు హెచ్.ఎస్. సుహర్వర్దీ ఇక్కడికి వచ్చాడు.

పాకిస్తాన్ కేంద్రశాసనసభలో తనకు అధిక మెజారిటీ ఉన్నప్పటికీ తాను పదవిని వదలికి రాజీనామా చేస్తానని మహ్మదలీ అన్నాడు. వలసివచ్చు ఒక పర్యవసానం [illegible] దేశానికి సేవచేయగల అన్ని అవకాశాలను పరిమితం చేశారని పార్టీ [illegible] వ్యక్తుల [illegible]లకు ప్రజాస్వామ్యాన్ని ఎరగానించిన దేశసంక్షేమం దుస్సాధ్యమని పేర్కొన్నాడు.

కారణాల వివరణ

మహమదలీ తన రాజీనామా కారణాల ఇలా వివరించాడు:-

గడచిన కొన్ని నెలలనుండి దేశంలో జరుగుతున్న సంఘటనలు నాకు చాలా బాధను కలిగిస్తున్నవి- నేను చాలా విచారంతోనే ముస్లింలీగ్‌తో సంబంధాల తెగద్రెంపులు చేసుకొంటున్నాను- నేను ఈ నిర్ణయానికి వచ్చుటకుగల కారణాల వివరాలకు తెలుపవలసి ఉన్నందున వివరింపక తప్పుతున్నది కాదు.

దేశానికి, ముస్లింలీగ్‌కు నా సాయశక్తులా సేవచేయడానికి కృషి చేస్తున్నాను- ప్రధానిత్వాన్ని నిర్వహిస్తుండటంతోపాటు ముస్లింలీగ్‌ను అభివృద్ధి పరచి దానికీర్తి ప్రతిష్ఠల హెచ్చింపుటకు ప్రయత్నించాను- రెండు సంవత్సరాలనుండి జరుగకుండా ఉన్న ముస్లింలీగ్ కౌన్సిల్ సమావేశాన్ని జరిపించినది- దీనికి అధ్యక్షునిగా సర్దార్ అబ్దుర్‌రాబ్ నిష్తార్‌ను ఎన్నిక కావించినది నేనే- నేను ముస్లింలీగ్‌కు ఇస్తున్న ఈ సహకారం వల్ల పాపట్ల సంస్థనాయకులకు సానుభూతి ఉండగలదని ఆశించాను- ముస్లింలీగ్ నాయకత్వంలోనే దేశపు రాజ్యాంగం సిద్ధమయినది- కాని దాని నాయకులు ఆ రాజ్యాంగాన్నే విమర్శించ మొదలు పెట్టారు- నేను ఆశించిన దానికి విరుద్ధంగా వారు వ్యవహరించారు.

పాక్ మంత్రిమండలి సమావేశం

మహమదలీ రాజీనామా పెట్టడంతో పాకిస్తాన్ కేంద్ర మంత్రిమండలి అత్యవసర సమావేశాన్ని జరిపినది- పాక్ అధ్యక్షులు మిర్జాతో పశ్చిమ పాకిస్తాన్ గవర్నరు ముస్తాఖ్ అహమద్ సుర్నాని ప్రత్యేక డాక్టర్ ఖాన్‌సాహెబ్ కలసి మాట్లాడారు. పాకిస్తాన్ కేంద్రశాసనసభ ప్రతిపక్ష నాయకుడు సుహర్వర్దీ తొలుత మహమదలీతోను ఆ తర్వాత పాకిస్తాన్ అధ్యక్షులు మిర్జాతోను సంప్రదించాడు

మెంజీస్ కమిటీ ప్రతిపాదనలు కొన్నింటికి నాసర్ అంగీకారం

కైరో, సెప్టెం 9

సూయజ్ కాలువ కమిటీ చేసిన కొన్ని ప్రతిపాదనల ప్రెసిడెంట్ నాసర్ అంగీకరించారని జర్నలిస్టు మహమద్ హైకల్ తెలిపాడు.

మహమద్ హైకల్ నాసర్ స్నేహితుడు. ఈజిప్టు రాజకీయాల్లో క్లిష్టపరిణామాలకు తోడనయినప్పుడు ఇతను అధ్యక్షుని అనధికార ప్రతినిధిగా వ్యవహరిస్తుంటాడు. నాసర్ అంగీకరించిన విషయాలు ఇవి.

(1) సూయజ్ కాలువ సమస్యపై పరిస్థితులు ఉద్రేకించడానికి కారణం తనుకాదు బ్రిటన్ అమెరికాల సైనిక సన్నాహాలే.

(2) సమస్య శాంతియుత పరిష్కారానికి ఆకాంక్ష.

(3) ఈజిప్టు సార్వభౌమాధికారాన్ని మిగతా రాజ్యాలు గౌరవించ వలెను.

(4) 1888 కన్వెన్షన్‌నుఅను సరించి అన్ని కాలాలలో అన్ని రాజ్యాల నౌకలు స్వేచ్ఛగా వాణిజ్యాన్ని జరుపు కొనుటకు స్వేచ్ఛను కలిగి ఉండవలసిన అవసరత.

సూయజ్ కాలువ నిర్వహణపై ఈజిప్టు మరియు ఇతర రాజ్యాలలో [illegible] ఒక అంతర్జాతీయ సంస్థ ఏర్పాటు అవసరమని నాసర్ అంగీకరించుటలేదు.

సూయజ్ కాలువలో పనిచేయుటకు చైనా పైలెట్లు

హాంగ్ కాంగ్, సెప్టెంబర్ 9

నలుగురు కమ్యూనిస్టు చైనా పైలెట్లు, తొమ్మందుగురు నీ. మెన్‌లు ఈజిప్టుయొక్క సూయజ్ కాలువ కంపెనీలో పనిచే యుటకు కాలువ అధికారులకు దరఖాస్తు పెట్టుకొన్నారు. హాంగ్, సైగ్స్టిక్‌ల నుండి గూడా ఈ విధముగా సూయజ్ కాలువ కంపెనీలో చేరుటకు దరఖాస్తు పెట్టుకొన్నారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికోత్సవము

హైదరాబాద్, సెప్టెం 7

హైదరాబాదు ప్రభుత్వ ప్రాథమిక బాలికా పాఠశాలలు సెప్టెంబర్ 6 మరియు 7వ తేదీలలో రెండవ పంచవర్ష ప్రణాళికోత్సవములను జరిపినవి. 6 వ తేదీ నాటి ఉదయము హైదరాబాదు పట్టణములోని ప్రభుత్వ బాలికా ప్రాథమిక పాఠశాలలన్నిటి నుండి విద్యార్థినులు కనులు తండువుగా తెలుపు ఆకుపచ్చ రంగు దుస్తులతో పట్టణ మంతయు ఊరేగింపులను జరిపిరి. ఊరేగింపులో రెండవ పంచవర్ష ప్రణాళికను గూర్చియు, శ్రీ విద్య యొక్క ప్రాముఖ్యమును గూర్చియు నినాదములతోను, పాటలతోను వివిధ భాషలలో ప్రచారము చేసిరి. ఊరేగింపులో వివిధ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు కూడ తమ పాఠశాలల బాలికలతో పాటు పాల్గొనిరి. ఊరేగింపులు ముగిసిన పిదప, ఆరు ప్రాథమిక పాఠశాలలను కేంద్రములుగా ఏర్పరచుకొని అద్భుత జండా వందనము చేసుకొని రెండవ పంచవర్ష ప్రణాళికకు సంబంధించిన వినోద కార్యక్రమములను జరిపిరి.

హైదరాబాద్‌లోని ప్రాథమిక బాలికా పాఠశాలలన్నిటినుండి ఈ ఉత్సవ సందర్భంలో బాలికల కొరకై ఏర్పరచబడిన పద్య పోటీలలోను, ఉపన్యాస పోటీలలోను బాలికలు పాల్గొనిరి.

ఆనాటి సాయంకాలం పట్టణములోని బాలికా ప్రాథమిక పాఠశాలన్నియు చేరి, తమ ముఖ్యకేంద్రం వద్ద జాతీయ పతాకప్రదానమును, మరియొక కార్యక్రమమును జరుపుకొనినవి. దానిని హైద్రాబాద్ పట్టణ విద్యాశాఖ పర్యవేక్షకులైన శ్రీ సోమసుందరంగారి అధ్యక్షతలో జరిపిరి.

సెప్టెంబరు ఏడవ తేదీ ఉదయం సుల్తానుబజారులోని పాఠశాలా కేంద్రమువద్ద శ్రీ గోపాలరావు ఎక్బోటే అధ్యక్షతన పట్టణ ప్రాథమిక బాలికా పాఠశాలలు తమ రెండవ పంచవర్ష ప్రణాళికోత్సవమును ముగించిరి.

పురుషుని కడుపులో స్త్రీగర్భాశయం

భావనగర్, సెప్టెం 9

ఒక పురుషుని పొత్తికడుపులో స్త్రీ గర్భాశయము కలదు.

స్థానిక ఆస్పత్రిలో ఒకరికి ఆపరేషన్ చేస్తుండగా డాక్టర్లు ఈవిషయాన్ని కనుగొన్నారు. ఈతని కడుపునుండి పెద్దగర్భాశయమును వదా భాయాలో డాక్టర్లు భద్రపరచారు.

మెహతాబ్ స్థానంలో శ్రీప్రకాశ

బొంబాయి గవర్నర్‌గా నియమింప బడగలడా?

బొంబాయి, సెప్టెం 9

మద్రాస్ ప్రస్తుత గవర్నర్ శ్రీ ప్రకాశ డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ స్థానే బొంబాయి గవర్నర్‌గా నియమింప బడగలడని తలచబడుచున్నది.

అక్టోబర్ మొదటివారంలో డాక్టర్ మెహతాబ్ ఇక్కడ గవర్నర్ పదవిని విరమించుకొని ఒరిస్సా ముఖ్య మంత్రిత్వాన్ని వహింప వెళ్లుకున్నారు. ఒరిస్సా ముఖ్యమంత్రి ఎన్. కె చౌధరినుండి అక్టోబర్ మొదటివారంలోనే హరేకృష్ణ మెహతాబ్ రాజీ తీసుకొనవలసిండిగా హైకమాండ్ ఆదేశించినది.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు

తొలుత పన్నెండుమంది న్యాయమూర్తులు ఉండగలరు

హైదరాబాద్, సెప్టెంబర్ 9

విస్తృతంచేయబడే ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పదిహేను మంది జడ్జీలతో ప్రధాన న్యాయమూర్తి కె. సుబ్బారావుగారి ఆధ్వర్యంలో పని చేయగలరని తెలుస్తున్నది.

ఎట్టిపరిస్థితిలోనూ సమ్మెనిర్వాహకులదేపూర్తిబాధ్యత

పారిశ్రామిక ఉత్పత్తి పెరుగుదల ఆర్థిక వ్యవస్థలో ముఖ్యాంశం

ద్వితీయ ప్రణాళిక క్రింద మరింత అభివృద్ధి సాధ్యమని రిజర్వుబ్యాంక్ ఆశాభావం

న్యూఢిల్లీ, సెప్టెం 9

"ఇటీవలి సంవత్సరాలలో పారిశ్రామిక ఉత్పత్తి పెరగడం భారత ఆర్థికవ్యవస్థలో ప్రశంసార్హమైనఅంశం. ద్వితీయ పంచవర్ష ప్రణాళికక్రింద ఉత్పత్తి మరింతఎక్కువ కాగలదని ఆశించవచ్చు" అని రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా సెంట్రల్ బోర్డు డైరెక్టర్లు 1956 జూన్ 30 తో అంతమయ్యే సంవత్సరానికిగాను సమర్పించిన వార్షికనివేదికలో పేర్కొన్నారు.

1955-56 కు ఉద్దేశించబడిన ఈ నివేదికలో యింకా యిలా ఉంది: "జాతీయాదాయం 18 శాతి పెరగడము, సేవింగ్స్ పెరగడం, ఉత్పత్తి పెరగడం ఫలితంగా ఇండియా గత ఐదేండ్లలో ఆర్థికరంగంలో కొంత అభివృద్ధిని సాధించినది.

మరాట్వాడాలో వ్యవసాయ కాలేజి ప్రారంభోత్సవం

పర్భని, సెప్టెం 9

మరాట్వాడాలోని తొలి వ్యవసాయ కళాశాలకు విద్యామంత్రి శ్రీ గోపాలరావు ఎక్బోటే నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్ర విభజనకుముందు మరాట్వాడాలో ఏర్పాటుచేయబడిన అనేక విద్యాసంస్థలలో యిదొకటి. నాందేడులో ఆయుర్వేద కళాశాల, ఔరంగాబాద్‌లో కాలేజిఆఫ్ ఎడ్యుకేషన్, న్యాయకళాశాల ప్రారంభించబడినవి. ఈ మాసాంతంలో ఒక వైద్యకళాశాల ప్రారంభించ బడుతుంది.

శ్రీ ఎక్బోటే ఈ సందర్భంలో ప్రసంగిస్తూ గతఆరేండ్లలో విద్యారంగంలో జరిగిన అభివృద్ధిని సమీక్షించారు. రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలలసంఖ్య 13,000 కు పెరిగింది- మాధ్యమిక పాఠశాలలసంఖ్య మూడురెట్లయింది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో మరో 2,500 ప్రాథమిక పాఠశాలలు, 1000 మాధ్యమిక పాఠశాలలు నెలకొల్ప బడుతాయి. సెకండరీ విద్యారంగంలోకూడ యిట్టి కృషి జరుగుతుంది.

సమర్థులైన ఉద్యోగుల కొరత వలన తొలిదశవర్ష ప్రణాళికను అమలుజరపడంలో కాలయాపుండి కలిగింది.

ద్వితీయ ప్రణాళికను జయప్రదంగా అమలుజరపడానికి 4,500 మంది వ్యవసాయ శాస్త్రజ్ఞులవసరమౌతారు. మరాట్వాడా ప్రజలకవసరాలకు ఒకకనీసవైద్య కళాశాలకూడ నెలకొల్పబడాలని తాను ఆశిస్తున్నానని ఆయనన్నారు.

విద్యార్థులకు వ్యవసాయక్షేత్ర నిర్వహణ, గ్రామనాయకత్వం, పరిశోధన లేక బోధనలకు కావలసిన విజ్ఞానాన్ని గరపడం అవసరమని ఆయనన్నారు.

నవ్యేఎన్నికలలో నిరసనలస్థానాల పోటీ

500 నియోజక వర్గాలలో అభ్యర్థుల్ని నిలుపుతుందట

పాట్నా, సెప్టెం 9

డా॥ రామమనోహర లోహియా స్థాపించిన భారత సోషలిస్టుపార్టీ పద్నే జనరల్ ఎన్నికలలో మొత్తం 3,500 స్థానాలలో సుమారు 500 స్థానాలకు పోటీ చేస్తుందట.

ఏ నియోజక వర్గంలో అయితే పార్టీసభ్యత్వం ఓటర్లలో 1 శాతి ఉన్నదో, అక్కడే అభ్యర్థిని నిలపాలనేది పార్టీవిధానమని డా॥లోహియా అన్నారు-

చేపకడుపులో స్త్రీ చేయి!

కలకత్తా, సెప్టెంబర్ 9

పెద్ద చేపకడుపులో ఒక స్త్రీ చేయి దొరికినది. ఈచేప కలకత్తా పార్క్‌సర్కస్ మార్కెట్‌లో అమ్మకానికి వచ్చినది. ఇదినముద్రపు చేప రకము, అయిదారు సేర్ల బరువుకలది- దీనినికోయగా లోనుండి చేయి కన్పించినది. ఈ చేయి పైభాగము క్రుళ్ళు స్థితిలోకలదు. గోళ్ళపైగల ఏర్పరి రంగునుబట్టి ఇది స్త్రీ చేయి యే నని తెలుపుచున్నది.

అణుశక్తి రంగంలో సాధించిన అభివృద్ధి

డా॥ భాభా వివరణ

న్యూఢిల్లీ, సెప్టెం 9

అణుశక్తి రంగంలో గత సంవత్సరం ఇండియాచెప్పుకోదగ్గ అభివృద్ధిని సాధించినదని భారత అణుశక్తి కమిషన్ అధ్యక్షుడు డా॥ హోమిబాభా నేడు రాత్రి ఒక ప్రైవేటు ప్రసంగంలో పేర్కొన్నారు.

భారతదేశంలో ఒక స్విమ్మింగ్ పూల్ రియాక్టర్‌ను నిర్మించడం ఈరంగంలో జరిగిన పనులలో ముఖ్యమైనదని ఆయనన్నారు.

ట్రాంబేలో భారత అణుశక్తి యంత్రాగారాన్ని నిర్మించడానికి పని ప్రారంభమైనదని ఆయనన్నారు. మన థోరియం యంత్రపు శక్తి హెచ్చించబడుతుంది. మన భవిష్యత్ రియాక్టర్లకొరకు నమూనా యంత్రాన్ని ఉత్పత్తిచేసే రియాక్టర్‌ను నెలకొల్పుకోవాలి. మొదటి స్విమ్మింగ్‌పూల్ రియాక్టర్ నిర్మాణం పూర్తయింది.

మెంజీస్ సంఘంతో నాసర్ చర్చలు

కైరో, సెప్టెం 9

నేటి సాయంత్రం ఈజిప్టు ప్రెసిడెంట్ నాసర్ మెంజీస్ కమిటీతో చివరి సమావేశాన్ని జరిపారు.

యింతకుముందు కమిటీ సభ్యులు ఆస్ట్రేలియా రాయబారి కార్యాలయములో సమావేశమైనారు. గత బుధవారంనాడు నాసర్‌తో సూయజ్ కాలువపై చర్చలు వాయిదా పడినవి. నేటి సమావేశం వాల్గవది.

మోలటో హెచ్చరిక

ఫ్లోర్స్ డి లార్నె, సెప్టెం 9.

ఫ్రెంచివిధానమోలటోయిక్కడ ప్రసంగిస్తూ 18 రాజ్యాల ప్రణాళిక ప్రాతిపదికపై సూయజ్ సమస్యా పరిష్కారానికి నాసర్ చర్చల్ని నిరాకరిస్తే, అంతర్జాతీయ వ్యవహారములలో విషమ పరిస్థితి తలెత్తగలదన్నారు. ఈ విషయమై తాను, విదేశాంగమంత్రి పినో లండన్‌కు వెళ్ళి, మెంజీస్ కైరోనుండి తిరిగి వచ్చిన తరువాత ఆజూనతో చర్చలు జరుపుతామన్నారు.

ఎయిర్ మార్షల్ ముఖర్జీ

బొంబాయి, సెప్టెం 9

ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌చీఫ్ అఫ్ ది ఎయిర్ స్టాఫ్ ఎయిర్ మార్షల్ ఎస్. ముఖర్జీ లండన్ మీదుగా యూనైటెడ్ స్టేట్సుకు ఆ దేశ ప్రభుత్వ ఆహ్వానంపై వెళ్లినారు.

వైర్‌లెస్ ఆపరేషన్ సర్టిఫికేట్ల పునరుద్ధరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

భారత వైర్‌లెస్ టెలిగ్రాఫ్ నిబంధన (1954) లక్రింద భారత ప్రభుత్వం మంజూరు చేసిన సర్టిఫికేట్లను పునరుద్ధరించుకొనేందుకు 1956 సెప్టెంబరు 30 వ తేదీలోగా నిర్ణీత ఫారాలలో దరఖాస్తు చేసుకోవాలని కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ నేడు ప్రకటించింది. ఆ ఫారాలను "వైర్‌లెస్ ఆడ్వైజర్, కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ" అనే చిరునామాకు వ్రాసి తెప్పించుకోవచ్చును-

కార్మికులకు ప్రభుత్వవిజ్ఞప్తి

వేతనాల సమస్యను పునఃపరిశీలించడానికి వేరేకమిటీని నియమించ సంకల్పం

హైద్రాబాద్, సెప్టెం 9

రాష్ట్ర మజ్దూర్ సంఘం మరియు ఎ.హెచ్. టి.యు.సి. లకు అనుబంధించబడిన కొన్ని కార్మికసంఘాలు కార్మికుల వేతనాలను హెచ్చించాలని కోరుతూ యిచ్చిన నమ్మెనోటీసును ప్రస్తావించి రాష్ట్రవిభజనకు ముందుఏర్పడే పరిస్థితులను అవకాశంగాగైకొని కలుషిత వాతావరణాన్ని సృష్టించడమే సమ్మెనిర్వాహకుల ఆశయమని స్పష్టపడుతున్నదని హైద్రాబాద్ ప్రభుత్వం ఒకప్రకటనలో పేర్కొన్నది.

ఈ నమ్మె నోటీసుకు గురి అయ్యే కొన్ని పరిశ్రమలు చాల ముఖ్యమైనవనీ, ప్రజలకు యిబ్బందులు కలుగకుండా చేయడానికి వేరే ఏర్పాట్లు చేయబడుతాయనీ, పరిస్థితులు విషమిస్తే ప్రజలకు యిబ్బందు లనుకల్పించిన కాఠిన్యత పూర్తిగా సమ్మె జారులపైనే ఉంటుందని ఆ పత్రికా ప్రకటనలో ప్రభుత్వము పేర్కొన్నది-

తక్కువ వేతనంపొందే కార్మికులకు కనీస వేతనం రు- 85, కరువు భత్యం రు. 15 ఉండాలని కోరుతూ ఈ సమ్మె తలపెట్టబడింది. పి-కెబ్రవరి. 17 న, మజ్దూర్ సంఘ సమ్మె సెప్టెంబర్ 19న ప్రారంభం కావలసి ఉన్నది.

ఆ ప్రకటనలో యింకా యిలా ఉంది: "సమ్మెను తలపెట్టిన పై రెండు కార్మిక సంస్థలూ చాలాకాలముగా వేతనాల హెచ్చింపు కోరుతున్నవి. గత ఐదేండ్లుగా ప్రభుత్వం వేతనాల స్థాయిని హెచ్చించినది. వేతనాలబోర్డుల్ని నియమించినది. కానిపక్షగీద నిపాక్సులులభించేదేమాత్రమైనా పారిశ్రామిక కార్మికులకు వేతనం రు. 1-12-0, కరువు భత్యం రు. 1-12-0 హెచ్చించినది. తిరిగి ఈ సమస్యల్ని వేరే కమిటీద్వారా పరిశీలించడం అవసరమని ప్రభుత్వం కాంక్షిస్తున్నది.

"అభ్యర్థనల మంచిచెడ్డల విషయం ఎలా ఉన్నా, యీ సమయములో సమ్మె వాంఛనీయం కాదు. కార్మిక సంఘాలు కోరినంత వేతనం పొందుతున్నరాష్ట్రాలలోకూడా లేదు. రాష్ట్ర విభజన దృష్ట్యా ప్రక్కరాష్ట్రాల పరిస్థితులతోపోల్చి ఏ విషయాలు [illegible]

"ఈ సమ్మెను కార్మిక సంఘాలలో ఎక్కువమంది, బాటర్ వర్కర్స్, డ్రైవర్లు, మునిసిపల్ సర్వీసులు లాటి ప్రజాపయోగ సర్వీసులున్నవి. అందువలన సమ్మె చేయరాదని ప్రభుత్వం కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నది. సమ్మె వలన ప్రజలకు యిబ్బందులు కలుగడమేగాక, ప్రభుత్వ సొమ్ము భారీగా కోల్పోతారు".

ఆకర్షకమైన మా ఆగస్టు అమ్మకమును ఈనెల 15 వ తేదీలో ముగించుటకు నిశ్చయించనైనది

శ్రేష్ఠతకు, పొదుపునకు ఈ తేదీలోపు మీకు కావలసిన అందమైన అన్నిదుస్తులను కొనండి

సరసమైన ధరలకు ప్రసిద్ధి జెందిన

నూతన రకములు:-

	అమ్మకపు ధర
ఇంగ్లీషు టూటోల్స్ లోలియా వాయిల్ 36"	రు. 8-12-0 గజము
అసలు ధర గజము రు. 9/12 & 10/8	
ఇంగ్లీషు టూటోల్స్ ప్రింటెడ్‌సన్ కాటన్ & డ్రెస్ పాప్లిన్ 36"	రు. 5-14-0 "
అసలు ధర గజము రు. 6/12/-	
ఇంగ్లీషు టూటోల్స్ టూట్రీన్ 36"	రు. 6-8-0 "
అసలు ధర గజము రు. 7/4/-	

మీ అభిమాన రకములలో ఉంచబడిన కొద్ది స్టాక్

జపానీస్ క్రేప్ సిల్క్ జార్జెట్ చీరెలు 6 గజములు	రు. 21-15-0 ఒకటి
ప్రింటెడ్ ఫినిష్ చీరెలు	రు 7/8 & 9/12 "
అమెరికన్ - ఇంగ్లీషు ప్లెయిన్ & ఎంబాస్డ్ సాటిన్ 36" (స్టయిల్లీసాయిల్డు)	రు. 2-8-0 గజము

దయ చేయండి:-

కేవల్‌రామ్స్

డివైటాపాప్
కింగ్స్‌వే - సికింద్రాబాద్
(K.P) ఫోన్ 7223

KEWALRAMS

విద్యారంగంలో అశాంతి

లోపించిన విద్యార్థుల క్రమశిక్షణ కారణం

భారత విద్యా రంగంలోని అశాంతికి ముఖ్య కారణం విద్యార్థులలో క్రమ శిక్షణ లోపించడమే. అందుపల్ల విద్యార్థుల క్రమ శిక్షణను గురించి నాఅభిప్రాయాలను సూటిగా చెపుతున్నాను. కొలది సంవత్సరాల క్రితం రాజస్థాన్ ప్రభుత్వానికి నేను సమర్పించిన నివేదికలోని సూచనల సారాంశాన్ని తిరిగి యిప్పుడు చెపుతున్నాను.

విద్యార్థులలో క్రమశిక్షణను కలిగించడానికి తల్లిదండ్రులు తమపిల్లల పట్ల ఏవిధంగా వ్యవహరిస్తారో అదే విధంగా మనంకూడ వ్యవహరించాలి. అయితే ఈ తేడా మాత్రం వుంటుంది. కుటుంబ వ్యవహారాలలో పరాయివాడి, అతనుపొరుగువాడైనా జోక్యం కల్పించుకునే అవకాశం వుండదు. మన విద్యా సంస్థలలో అట్టి రక్షణ మాత్రంలేదు. అందువల్ల విద్యార్థులయొక్క సంరక్షకులు, విద్యా సంస్థల అధికారులు, అధికారంలోవున్న ప్రభుత్వం తప్ప మరే యితర సంస్థా – అది రాజకీయసంస్థగాని, మరొక సంస్థగాని, విద్యార్థుల సమస్యలలో జోక్యం కలిగించుకోకుండా కట్టుదిట్టం చేయాలి. ఇది నా మొదటి సూచన. ప్రముఖ రాజకీయ పక్షాల నాయకులు సమావేశమై, విద్యార్థి లోకాన్ని రక్షణ ప్రాంతంగా పరిగణించి, అందులోకి అడుగు పెట్టరాదని వాగ్దానం చేయాలి. రాజకీయ పక్షాల మధ్యగల విభేదాలు విద్యార్థుల ఐకమత్యానికి భంగం కలిగించరాదు. పెద్దలయొక్క సలహా సంప్రతింపులు ఆ కారణం వల్ల విద్యార్థులకు దూరంకాకూడదు పెద్దలు చెప్పిన మాటలు వారి లేత మనస్సులమీద బాగా హత్తుకొంటాయి. అందువల్లభిన్న భిన్నమైన సలహాలు వారికి అమితమైన చెరుపును కలిగిస్తాయి. ఆ వాగ్దానాన్ని అక్షరాలా పాటించి, ప్రత్యక్షంగా అమలు జరపాలి. అది నా రెండవ సూచన. గౌరవప్రదమైన అట్టివాగ్దానం అమలులో వున్నదని ప్రజలకు బాగా [illegible] పరచి, ఏ ఒక్క వర్గం మరొక వర్గానికి వ్యతిరేకంగా విద్యార్థులను బలపరచదని స్పష్టం చేయాలి.

విద్యార్థుల కోర్కెలు

విద్యార్థుల కోర్కెలపట్ల అధికారులు ప్రదర్శించే వైఖరే విద్యార్థులు క్రమశిక్షణకు భిన్నంగా వ్యవహరించడానికి ఎక్కువ కారణమౌతున్నది. విద్యార్థులు తమ కోర్కెలను గురించి పైవారికి విజ్ఞప్తి చేసుకునే హక్కు విద్యార్థులకులేదని ఎవరూ అనరనుకుంటున్నాను. విద్యార్థులు నివేదించే ప్రతి విజ్ఞప్తిని అవసరమైన ఉన్నత స్థాయిలో ఆలస్యంలేకుండా పరిశీలించాలి. దీర్ఘకాల ప్రయోజనాలు గల నిర్ణయాలు, అన్ని విషయాలు సావధానంగా పరిశీలించి, అనుకున్న వ్యవధిలో జరగాలి. ఆనిర్ణయాలను సానుభూతితో స్పష్టంగా ప్రకటించి వాటిని అమలు జరపాలి. వారు విజ్ఞప్తిని సమర్పించినప్పటినుంచీ అధికారులు నిర్ణయాన్ని ప్రకటించడానికి ఎక్కువ ఆలస్యం వుండకూడదు. వీలైనంత వరకూ ఆనిర్ణయం విజ్ఞప్తిమీద సంతకం చేసిన వారికి చదవి వినిపించాలి. తరుచుగా ఒక అధ్యాపకుని మీదగాని, ఒక ఉద్యోగి మీదగాని ఫిర్యాదులు చేయబడుతూ వుంటాయి. అందులో తప్పేమీ లేదు. అయితే అట్టి వైఖరిని నిరుత్సాహపరచాలి. అయితే ఆఫిర్యాదులను విచారించేటప్పుడు ఈ క్రింది విషయాలను స్పష్టం చేయాలి. ఎవరి మీద అయితే ఫిర్యాదు దాఖలు చేయబడిందో ఆ వ్యక్తికి సంజాయిషీ చెప్పుకొనే అవకాశం యివ్వాలి. అంటే విచారణ న్యాయంగాను, పూర్తిగాను జరగాలి. ఫిర్యాదుమోపబడిన వ్యక్తి దోషి అని నిర్ణయించబడితే, ఆయనపై తీసుకొనే చర్య యొక్క స్వభావం, దాని పరిమితి విద్యాసంస్థ నిర్వాహకులు నిర్ణయించాలిగాని విద్యార్థుల సూచనలకు అవకాశం యివ్వకూడదు.

నిర్ణయం ప్రకటించబడగానే దానిని పాటించడానికి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. పైవిధంగాకాక ద్వంద విధానం అవలంబించడం వల్లనే యిప్పుడు మనం చూస్తున్న అనేక అనర్థాలు సంభవిస్తున్నాయి. విద్యార్థుల పైచర్య తీసుకోడం అదే సమయంలో వారియొక్క అకారణ కోర్కెలకు తలఒగ్గడం జరుగుతున్నది. చర్య తీసుకోవడాన్ని వర్జించాలి. అయితే, ఆ నిర్ణయానికి మించి గాని దానికి వ్యతిరేకంగాగాని విద్యార్థులకు అనుకూలంగా ఏమీ జరగకూడదు. లేకపోతే ఆఆవేశాలు తగ్గేటంతవరకూ విద్యాసంస్థను మూసివేయడానికి సిద్ధపడివుండాలి.

విద్యార్థి సంఘాలు

పటిష్టమైన విద్యార్థుల సంఘాలను విశ్వ విద్యాలయాలలో అంతర్భాగాలుగా చేస్తే, విద్యార్థులలో క్రమశిక్షణ పెంపొందడమే గాక, విద్యాభివృద్ధిని కూడా సాధించవచ్చును. ఈ క్రింది మూడు నిబంధనలకు లోబడి విద్యార్థి సంఘాలకు పూర్తి పరిగణన యివ్వాలి.

1. విద్యార్థి సంఘ సభ్యులు హర్తాళ్ళు, ప్రాయోపవేశాలు మొదలైన ప్రత్యక్ష చర్యలను ప్రచారం చేయమనీ, ప్రోత్సహించమనీ, సహించమనీ వాగ్దానం చేయాలి. ఎందువల్ల? ప్రభుత్వ శాసనాలను గౌరవించి, శాంతి భద్రతల రక్షణను పాటిస్తేనే నాగరిక జీవనానికి స్థిరత్వం ఏర్పడుతుంది. అంటే ఏదైనా వివాదంసంభవించినప్పుడు ఉభయ పక్షాలు పరస్పరం సంప్రతించి ఒక అంగీకారాన్ని కుదుర్చుకోవాలిగాని, అంతులేని ఆందోళన సాగించి ప్రయోజనం లేదు.

2. విద్యార్థి సంఘాల జమా ఖర్చులు క్రమం తప్పకుండా స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థచేత తనిఖీ చేయబడాలి.

3. విద్యార్థి సంఘం యొక్క కార్యక్రమాన్ని గురించి ఆ విద్యా సంస్థ అధిపతికి ముందుగా తెలియజేయాలి. మరొక పరిమితులు లేకుండా విద్యార్థుల స్వాతంత్ర్యాన్ని మనం పరిగణిస్తున్నామని వారికి విశ్వాసం ఏర్పడితే, పైషరతులను వారంతటవారే పాటిస్తారనుకుంటారు.

క్రమశిక్షణ అనేది విద్యార్థులకు సచ్ఛీలాన్ని అలవరచడానికి జరిగే కృషిపైన ఆధారపడి ఉంటుంది. తల్లిదండ్రులు తమ పిల్లలను మతధర్మాల విషయంలోనేమి, నైతిక సూత్రాల విషయంలోనేమి యిచ్చే శిక్షణవల్లనే పిల్లలకు మంచి శీలం అలవడుతుంది- ఒకవేళ తల్లిదండ్రులు ఆ విషయములో ఏదైనా లోపం చేస్తే,స్కూలులోకి వచ్చిన తర్వాత అధ్యాపకులు ఆ కొరతను తీర్చాలి. అంటే, విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించడం, విశాల హృదయాన్ని అలవరచడం; నైతిక శక్తిని కలిగించడముతో సరిపోదు. ఇందుకు సరైన అధ్యాపకులు కావాలి. తాను బోధించే విషయాలయందు, తన విద్యార్థులయందు ప్రేమగల అధ్యాపకులు కావాలి. పరీక్షలలో నూటికి ఎక్కువమందిఉత్తీర్ణులుకావడమైన, అధ్యాపకుడు బోధించే విషయాల సంఖ్యపైన అధ్యాపకుని విజయము ఆధారపడిలేదు. అవి కొంతవరకూ ముఖ్యమే అయినా, అధ్యాపకుని విజయం తన శిష్యుల సక్రమ ప్రవర్తనపై ఆధారపడివుంటుంది.

ఈ విషయాలన్నీ పాఠ్య గ్రంథాలలో లభించవు- మన సాహిత్య, చారిత్రక గ్రంథాలలోని పసిడి తునకలను అధ్యాపకుడు సేకరించి విద్యార్థులకు బోధించాలి.

విద్వద్గోష్ఠులు

క్లాసు గదులలోగాక, తీరిక సమయాలలో విద్వద్గోష్ఠులను ఏర్పాటు చేసి,మహత్తర విషయాలను చర్చకు పెట్టి, విద్యార్థులలో విజ్ఞాన తృష్ణను పెంపొందించాలి- ఈ సందర్భంలో అధ్యాపకులకు విషయ నిర్ణయంలో శిక్షణ యివ్వాలి.

మరొక కారణం

విద్యారంగంలో యిట్టి అశాంతి ప్రబలడానికివిద్యావిధానంలోవిశ్వాసం లేక పోవడంమరొక కారణం. విద్యావిధానాన్ని గురించి శాసనసభలలోను,విశ్వవిద్యాలయాలఅకడమిక్ కౌన్సిలు సమావేశాలలోను విమర్శించవచ్చును- విద్యార్థుల సమావేశాలలో విద్యావిధానాన్ని విమర్శించడంవల్ల అంతులేని చెరుపు కలుగుతున్నది. విద్యావేత్తలువిద్యావిధానాన్నిస్థూలదృష్టితో చూడాలి. విద్యార్థులు అట్టి దృక్పథాన్ని కలిగి వుండకూడదు. ఒక హైస్కూలు హెడ్మాష్టరు తన విద్యార్థులందరూ రెండవ తరగతిలో ఉత్తీర్ణులు కారని భావించడంలో తప్పులేదు- అయితే, విద్యార్థి మాత్రం, వ్యక్తిగతముగా తాను కనీసం రెండవ తరగతిలోనైనా ఉత్తీర్ణుడవుతాననీ దృఢనిశ్చయంతో పాటుపడాలి. ప్రతి విద్యార్థి యీ విధంగా అనుకోవాలి. "నాకు గల వ్యవధి చాల పరిమితం- విద్యా విధానంతో నాకు ఎట్టి నిమిత్తము లేదు. నా పాఠాలను నేను బాగా చదివి శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. అప్పుడు నేను ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణుడను కాగలను!" సహనశక్తిలేని మన విమర్శకులు విద్యార్థుల సమావేశాలలో మన విద్యావిధానాన్ని తూర్పారపడుతున్నారు- తత్ఫలితంగా విద్యార్థులకు విద్యావిధానంపట్ల నిరసన భావం ఎక్కువవుతున్నది- విశ్వాసము లోపిస్తే అశాంతి యేర్పడక తప్పదు.

ప్రస్తుత కర్తవ్యం

మన ఆధునిక జీవితం అనేక క్లిష్ట విషయాలతో కూడివున్నది. ఏ రంగములోనైనా అశాంతిని తొలగించడానికి ప్రతి ఒక్కరూ తమ విధి బాధ్యతలను సక్రమంగా నెరవేర్చాలి.

విశ్వవిద్యాలయాలు ఈనాడు నాలుగు మూలస్తంభాలమీద నిలబడివున్నాయి:- 1- ప్రభుత్వం. 2. పౌజులు. 3.అధ్యాపకులు- 4-విద్యార్థులు- పైనాలుగు వర్గాలు నిర్వహించవలసిన బాధ్యతల విషయంలో రెండు అభిప్రాయాలకు తావులేదు.

1. ప్రభుత్వం విద్యాబోధన, పరిశోధనలకు విశ్వవిద్యాలయాలకు విరివిగా ధన సహాయం చేసి,విద్యావిషయంలో విశ్వవిద్యాలయాల స్వాతంత్ర్యమును గౌరవించాలి.

2. విశ్వవిద్యాలయాలయొక్క నైతిక స్థాయికిగాని, విద్యా ప్రమాణాలకు గాని భంగము కలిగేటట్లు ప్రజలు విశ్వవిద్యాలయాలమీద ఎట్టి వత్తిడి తీసుకురాకూడదు.

3. విద్యార్థులకు క్రమశిక్షణను, సచ్ఛీలాన్ని అలవరచడమే తమ పవిత్ర ధర్మమని అధ్యాపకులు భావించాలి.

4. విద్యార్థులు అమూల్యమైనటువంటితమ కాలాన్నివృథాగా పోనిస్తే, తమ జీవితాలు వ్యర్థమవుతాయని గ్రహించి, నిరర్థకమైన పనులు చేయకుండా వుండాలి- ఈ పైనాలుగు సూత్రాలను బట్టి మినహాయింపులు లేకుండా విధిగా పాటించబడాలి.

పైన పేర్కొనబడిన నాలుగు వర్గాలలోను ప్రతి ఒక్క వర్గంలోని సభ్యులు మిగతా మూడు వర్గాలకే బాధ్యతనున్నాయనీ, తమకు ఎట్టి బాధ్యతలు లేకుండా హక్కులు మాత్రం వున్నాయని భావిస్తున్నారు. మిగతా వారాలవారు వారి బాధ్యతలను నెరవేర్చడం లేదనే నెపంతో, తానుకూడ తమ బాధ్యతల విషయంలో నిర్లక్ష్యంగా వుంటున్నారు. మనం మన బాధ్యతలను నెరవేర్చ డానికి ముందు మిగతా వారు తమ బాధ్యతను నెరవేర్చరా అని కూర్చుంటే ఏ సమస్యా పరిష్కారం కాదు. ప్రతి వ్యక్తి తన విధ్యుక్త ధర్మాన్ని, యితరులతో నిమిత్తం లేకుండా, నెరవేర్చడానికి మహాత్మాగాంధి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలనిశ్రీమాన్ రాజగోపాలాచారి చెప్పారు. "నీ పొరుగువారు నీకు ప్రతి సహాయం చేసినా, చేయకపోయినా, నీపై ప్రేమ చూపకపోయినా నువ్వు వానిని ప్రేమించు" అన్న సత్యాన్ని గుర్తించి వ్యవహరించాలి. లేకపోతేఅల్లకల్లోలము, అశాంతితప్పవు. గవ్యక్తిగత బాధ్యతల సక్రమ నిర్వహణ ఒక్క విద్యారంగంలోనేగాక, అన్నిరంగాలలోను అశాంతిని తొలగించగలదు.

(ఆకాశవాణి సౌజన్యంతో)

[డాక్టర్ జి. యస్. మహాజని]
(ఢిల్లీ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు)

ప్రపంచ వైజ్ఞానికసంస్థ

సాంకేతిక సహాయం

సయాంలో దేవాలయ ప్రాంగణంలో పనిచేసే చిన్నపాఠశాలకానివ్వండి- ఇండియాలో ఇంజనీరింగు కళాశాలలో ఒకతరగతి కానివ్వండి, ఇండోనీషియాలో నైజ్ఞానిక పరిశోధనాలయం కానివ్వండి, ఆఫ్ఘన్స్థాన్‌లోని ఒకపర్వత ప్రాంత గ్రామం కానివ్వండి, ఫిలిప్పీన్స్‌లోని పట్టణాటూరివీధిబడికానివ్వండి, లంకలో అడవులనుకొట్టి కొత్తగా సాగులోకి తెస్తున్న ప్రాంతాలు కానివ్వండి- యీ అన్నిచోట్లకూడా ప్రపంచ విజ్ఞాననమితి నైజ్ఞానిక, సాంకేతిక సహకారాన్ని అందజేస్తూ ఉంది. ప్రపంచ నైజ్ఞానిక సమితిఅంటే ఏమిటో సంగతి తెలియనివారు అదియారక్‌లో ఒకమూల తన కార్యాలయాన్ని నెలకొల్పుకొన్న అంతర్జాతీయసంస్థగామాత్రమే అనుకుంటూ ఉంటారు. కాని పైన పేర్కొన్న ప్రాంతాలలోమాత్రం మనకుప్రపంచ నైజ్ఞానికసంస్థ ఆర్థికాభ్యుదయ సాధనకు ఆసియాదేశాలలో సాగిస్తున్న కృషి లోచననగోచరమౌతుంది. ఈ విధంగా 12 ఆసియాదేశాలలో ఆర్థికాభ్యుదయ సాధనకు మిత్రరాజ్య సమితి తలపెట్టిన కార్యక్రమం కింద ప్రపంచనైజ్ఞానికసమితి పంపిన ఇంజనీర్లు, విజ్ఞానులూ, విద్యావేత్తలూ లభిస్తారు.

ఈఏడాది ప్రారంభంలో 46 దేశాలకు 184 మంది నైజ్ఞానికులైన స్త్రీ పురుషులను ప్రపంచనైజ్ఞానిక సమితి పంపించింది. అందులో 48 మంది ఆసియాదేశాలలో పనిచేస్తూన్నారు- 1956 సంవత్సరాంతానికి ప్రపంచం మొత్తంమీదప్రపంచనైజ్ఞానికసమితి కార్యకర్తలసంఖ్య 300 వరకు పెరుగలదు- ఆ వారకు ఆసియాదేశాలలోకూడా యీ సాంకేతిక నిపుణులసంఖ్య హెచ్చుతుంది. ఇందువల్ల అనేకసత్ఫలితాలు తప్పక చేకూరగలవనడానికి ఎట్టినందేహం అక్కరలేదు- అంతర్జాతీయ సంస్థల నుంచి లభించగల సాంకేతికసహాయం [illegible] యీనాడు ప్రపంచంలో మరెక్కడా లభించడంలేదు- ఎందుకంటే యీ ఆసియా దేశాలు స్వాతంత్ర్య పథంలో ఇప్పుడిప్పుడే తలఎత్తిన కొత్తదేశాలే అయినప్పటికీ, వాటిని పట్టి పీడిస్తున్నసమస్యలుమాత్రం తరతరాలనాటివి- తాతల నాటినుంచి తీరని సమస్యలుగా ఉన్నవాటిని ఇప్పుడు పరిష్కరించాలంటే, విదేశ సహాయం చాలాకావలసి ఉంటుంది- కానివిదేశాలనుంచి వాటికిలభించే యీసహాయం చేసరతుగా నిర్నిబంధంగా జరగాలి- నిజానికి మిత్రరాజ్యసమితి తలపెట్టిన సాంకేతిక సహాయ కార్యక్రమం ఇలాంటిదే- దీనిప్రకారం సహాయాన్ని స్వీకరించే దేశం అంతపెచ్చుగా కాకపోయినప్పటికీ సరిసమానంగా అయినా ఖర్చులను భరించవలసిఉంటుంది.

ప్రపంచ నైజ్ఞానికసంస్థ గడచిన అయిదేళ్ళుగా విద్యానైజ్ఞానిక రంగాలలో జరూరుగా నిర్వహించ వలసిన కార్యకలాపాలనేకం సాయశక్తులా నిర్వహిస్తోంది- విద్యారంగంలోనేమి, నైజ్ఞానిక రంగంలోనేమి దీర్ఘకాలం కృషిచేస్తేతప్ప వెన్వెంటనే ఫలితాలు సిద్ధించవు- ఏదేశంయొక్క ఆర్థిక సాంఘికాభివృద్ధిఅయినా,యీరెండు రంగాలలో చేసేకృషి మీదనేఆధారపడి ఉంటుంది.

గ్రామీణ ప్రాంతాలలో జీవన ప్రమాణాలను అభివృద్ధి చేయాలంటే ముఖ్యంగా వరోజన విద్యను వ్యాపింపజేయడం అవసరం- ఇది గుర్తించి ప్రపంచ నైజ్ఞానికసంస్థ ప్రాతిపదిక విద్యారంగంలో సాంకేతికసహాయం అందజేయడానికిపూనుకున్నది. ప్రాథమిక, మాధ్యమిక విద్య, వృత్తివిద్య ఉపాధ్యాయుల శిక్షణ, యూనివర్సిటీవిద్య నైజ్ఞానిక పరిశోధన విషయాలలోకూడా యీ సస్థ యథోచితంగా సహాయం చేస్తున్నది.

ప్రపంచ నైజ్ఞానికసంస్థ బహుముఖంగా అందజేస్తున్న సాంకేతిక సహాయానికి ఇండియాలో అదిసాగిస్తున్న కృషేనిదర్శనం- ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు, హైడ్రాలిక్స్, అనకట్టలనిర్మాణం, సివిల్ ఇంజనీరింగు, ఎలెక్ట్రానిక్ పరికరాలు, శాకానమూనాలపరిశీలన మొదలైనఅనేక రంగాలలో ప్రపంచనైజ్ఞానిక సంస్థ తాలూకు ప్రతినిధివర్గాలు కృషిచేస్తున్నాయి- కలకత్తావద్ద ఖరగ్పూర్‌లో ఉన్నభారతీయ సాంకేతిక శాస్త్ర సంస్థకు ప్రపంచనైజ్ఞానికసంస్థ అంతర్జాతీయ నిపుణులబృందాన్ని సరఫరాచేసింది.

ఆచరణరీత్యా శిక్షణపొందిన నిపుణులైన ఇంజనీర్లను తర్ఫీదు చేయడానికి యీసంస్థలో నుముఖ్యంగాకృషి జరుగుతోంది- పారిశ్రామికోత్పత్తి విధానాలలో ఒకశిక్షణ తరగతినీ ఇక్కడ ఏర్పాటు చేయడానికి ప్రపంచనైజ్ఞానికసంస్థ విశేషంగా తోడ్పడింది- ప్రపంచ నైజ్ఞానికసంస్థ ప్రతినిధివర్గం సహకారంతో, ఖరగ్పూర్‌లోఒకనమూనా ఫ్యాక్టరీ నెలకొల్పబడింది- ఇప్పుడీప్రతినిధి వర్గం వారు ఇంజనీరింగుకు సంబంధించిన యితరశాఖలలో కృషిచేస్తున్నారు.

బొంబాయిలోని రెండవ ప్రాంతీయసాంకేతిక సహాయసంస్థలోమరో ప్రతినిధివర్గం యీఏడాది పనిప్రారంభిస్తుంది- ప్రపంచనైజ్ఞానికసంస్థ ప్రతినిధివర్గాలు బొంబాయి ప్రాంతానికి కొత్తకాదు.పూనాలోని కేంద్రజల విద్యుత్తు పరిశోధనాగారంలో డెన్మార్కు, పశ్చిమజర్మనీ, స్విట్జర్లాండు, స్వీడన్‌లతాలూకు నైజ్ఞానికులు భారతీయ రేవు సమస్యలను పరిష్కరించడంలోనేమి, నౌకా పరీక్షానిమిత్తం ఒకఅత్యాధునిక తటాకాన్ని నిర్మించడంలోనేమి, భారతీయ ఇంజనీర్లకు ఎంతో సహాయపడ్డారు

గడచిన కొలది సంవత్సరాలలో భారతదేశం నైజ్ఞానికంగా పారిశ్రామికంగా ఎంతోవిశేషమైన అభివృద్ధిని సాధించింది- ఫలితంగా ప్రజలలో విజ్ఞానసమాచారాలను తెలుసుకోవాలనే తృష్ణస్కర్కైంది- ఈ సమస్యా పరిష్కారంలో అంతర్జాతీయ సాంకేతికసహాయ కార్యక్రమం కింద ప్రత్యేకసహాయం చేయడానికి అవకాశం లభించింది- న్యూఢిల్లీలో అంతర్జాతీయ నైజ్ఞానికసమాచారసేకరణ [illegible] ప్రపంచనైజ్ఞానికసమితి నిపుణులవర్గం ఒకటి 1955 నుంచి తగునలహా సహకారాలతో విశేషంగా తోడ్పడింది- 1955 వ సంవత్సరాంతంనాటికి ఏడాదికి 5000 పత్రాలు 500 అనువాదాలు సరఫరా చేయగలిగింది- 1955 వ సంవత్సరంలో మిత్రరాజ్యసమితి సాంకేతికసహాయ పథకానికిచెందని యితర రంగాలలోకూడా సహాయం చేయడానికి పూనుకొన్నది- ప్రస్తుతం 7 ఆసియాదేశాలలో 18 ప్రతినిధి వర్గాలు ప్రపంచ నైజ్ఞానికసమితి తరఫున కృషిచేస్తున్నాయి.

పాఠశాలల పాఠ్యప్రణాళికల సంస్కరణనిమిత్తము, నైజ్ఞానిక చిత్రవస్తు ప్రదర్శనాలయాల అభివృద్ధి నిమిత్తము ఇండియాకు రెండుప్రతినిధివర్గాలు వస్తాయి- పదార్థవిజ్ఞాన శాస్త్రం భాషాబోధ, శిశుప్రవృత్తి పరిశీలన, గ్రామీణ ఉపాధ్యాయ శిక్షణ, మొదలైనవిషయాలలోనలహా యిచ్చేనిమిత్తం థాయ్‌లాండ్‌కు కొన్ని ప్రతినిధివర్గాలు వెళ్తాయి- పోతే ముద్రణపరిపాలన వ్యవస్థ మొదలైన విషయాలకు సంబంధించిన సలహాలిచ్చేనిమిత్తం అఫ్ఘన్‌స్థాన్‌కు మరికొన్ని ప్రతినిధివర్గాలు వెళ్తాయి- ఈ వివిధ సాంకేతికసహాయ కార్యక్రమాలలో నిపుణులనే వారు కాక ప్రత్యక్షానుభవంగల కార్యకర్తలే తరుచుగా పాల్గొంటూ వుంటారు- ప్రస్తుతం భారతదేశంలో 8 మంది ప్రపంచనైజ్ఞానికసంస్థ నిపుణులు పనిచేస్తున్నారు- ఇదేవిధంగా, 110 మంది పైగా భారతీయ నిపుణులు అఫ్ఘనిస్థాన్, బ్రెజిల్, ఇండోనీషియా ఇరాక్, లైబీరియా, లిబియా, ఫిలిప్పీన్‌లలో పాల్గొంటున్నారు-అలాగే ఇండోనీషియా, లైబీరియాలలో భారతీయవిద్యావేత్తలు ప్రపంచనైజ్ఞానికసంస్థ ప్రతినిధి వర్గాలకు నాయకత్వం వహిస్తున్నారుకూడా. విదేశాలలో సాంకేతిక సహాయకార్యక్రమంలో పాల్గొని ఇటీవలనే స్వదేశానికి తిరిగివచ్చిన ఒకభారతీయ విజ్ఞానవేత్త ఇలా వ్యాఖ్యానించారు.

"ఇండియా వెనుకబడినదేశమే అయినా, దానితరహాలేరు- ఇక్కడ వివిధ రంగాలలో పలురకాల స్థాయిలో అభివృద్ధి సాధించబడింది. ఈనైపుణ్యం దినదిన జీవితానుభవంవల్లనేమి, సాంప్రదాయకమైన విజ్ఞానంవల్లనేమి, భారతీయ నిపుణులు విదేశాలలో సాంకేతికసహాయ కార్యక్రమాలలో తమనైపుణ్యాన్ని విజ్ఞానాన్ని సద్వినియోగపరచి విశేషంగా సహాయపడుతున్నారు

విదేశాలలో ప్రపంచ నైజ్ఞానిక సంస్థ మిత్రరాజ్యసమితి తాలూకు ఇతరశాఖలూ నిర్వహిస్తున్న సాంకేతిక సహాయకార్యక్రమాల ముఖ్యలక్షణం దీనివల్ల స్పష్టమౌతుంది- అది ఏమిటంటే, యీ కార్యక్రమాలన్నీ యిచ్చిపుచ్చుకొనే కార్యక్రమాలేగాని కేవలం దానిప్రధానమైన కార్యక్రమాలుకావు- కార్యక్రమాలలో పాలుపంచుకొని పరస్పరం సహకరించుకోవడమే వీటి విశిష్టత.

విద్యార్థుల నైతిక పునరుద్ధరణ: విద్యా సంస్థల కర్తవ్యం

ఆధునిక వీరులు:

హవల్దార్-మేజర్ పీరూసింగ్

రాజస్థాన్ రాష్ట్రంలో జయపూర్ జిల్లాలో బేరీ గ్రామంలో ఒక సామాన్య కర్షక కుటుంబంలో పీరూసింగ్ జన్మించారు. బాల్యంనుంచే పీరూసింగ్‌లో నాయకత్వ లక్షణాలు ద్యోతకమవుతూ ఉండేవి. పీరూసింగ్ ఆటస్థలంలో అడుగు పెట్టగానే తోటి బాలురంతా పీరూ, పీరూ (పీరూ అంటే గురువు అని అర్థం) అంటూ స్వాగతం చెప్పేవారు. కర్రసాము అంటే పీరూసింగ్ చెవికోసుకునేవాడు. మైలు పరుగులు పరుగులోనూ, కర్రసాములో నూ ఆయనకు అతనికి సాటి ఎవరూ లేరు.

తన 18వ ఏట, 1936లో ఆయన పంజాబు సైనిక దళంలో ప్రవేశించారు. మంచి సైనికుడుగానే గాక, క్రీడా రంగంలో దిట్టగా కూడా ఆయన గణన కెక్కాడు. ఆయన గొప్ప వేటగాడు కూడాను. 1941-42 సంవత్సరాలలో సైనిక దళ శిక్షణ కేంద్రంలో సైనిక వ్యాయామ శిక్షకుడుగా ఆయన తన పదవిని అతి సమర్థతతో నిర్వహించాడు. ఆ తరువాత ఆయనకు క్వార్టర్ మాస్టర్ హవల్దార్‌గానూ, హవల్దార్ మేజర్‌గానూ ఉన్నత పదవులివ్వబడ్డాయి. హవల్దార్ మేజరు హోదాలోనే ఆయనను యుద్ధకాలంలో జపానుపంపారు. జపాను నుంచి స్వదేశానికి తిరిగి రాగానే ఆయనను రాజపుటానా రైఫిల్సు దళానికి బదిలీ చేశారు.

1948 లో కాశ్మీర్ లోయలో కొండజాతుల వారు దురాక్రమణ జరిపినప్పుడే, పీరూసింగ్‌కు తన వీరత్వాన్ని ప్రదర్శించడానికి అవకాశం దొరికింది. భారత సైనిక దళాలు శత్రుమూకలనుహాన్‌టోవర్ నుంచి ట్రహగమ్‌కూ, అక్కడి నుంచి దిత్వాల్ సరిహద్దులకూ తరిమివేశాయి. అక్కడే ఒక ఎత్తయిన కొండపై తమ చుట్టూ గోతులు త్రవ్వుకుని శత్రుమూకలు తిష్ఠవేశాయి. ఎవరైనా ఆ ప్రాంతానికి రాగానే తుపాకులు పేల్చి చంపడానికి వీలుగా వారు ఆగోతులలో మరి తుపాకులు ఏర్పాటు చేసుకున్నారు. ఈ శత్రు స్థావరాన్ని ముట్టడించడానికి పీరూసింగ్ నాయకత్వానగల దళం ఎంచుకోబడింది. ఆయన నాయకత్వం కింద 11 గురి సైనికులతో కూడిన ఒక విభాగం ముందుకు సాగింది. ఆ కొండను అధిగమిస్తూండగా శత్రుమూకల తుపాకుల గుళ్ళకు ఆయన సహచరులలో కొంతమంది బలి అయిపోయారు. అయినా, ఆయన మిగిలిన వారిని ప్రోత్సహిస్తూ, ముందుకు సాగారు. గోతులలో దాగుకున్న శత్రువులు విసిరిన బాంబుల ఆఘాతాలకు లెక్కచేయక తన వద్దగల స్టెన్ తుపాకుల సహాయంతో శత్రుమూకలను చెల్లాచెదురుచేసి దొరికినంత మందిని సన్నీ సహాయంతో హతమార్చుతూ ఆయన ముందుకు సాగిపోయారు. వెనక్కి తిరిగిచూడగా తన సహచరులందరూ కొంత మంది తుపాకి గుళ్ళకూ, మరికొంత మంది బాంబుల ఆఘాతాలకు తట్టుకోలేక నేలకొరిగారు. ఇక, తానే అసహాయశూరుడుగా ముందుకు సాగిపోవలసి వచ్చింది. శత్రువుల తుపాకికాల్పుల వల్ల మొహం రక్తసిక్తమైంది. శరీరమంతా గాయాలుపడ్డాయి. అయినా తన ప్రాణాలను సయితం లక్ష్యపెట్టక శత్రుమూకలను చెల్లాచెదురుచేస్తూ మరో స్థావరాన్ని ముట్టడించాడు. అయితే విధిబలీయమైనది. హఠాత్తుగా శత్రుస్థావరం నుంచి విసిరిన ఒక తుపాకి గుండు ఆయన పాల భాగంలోకి చొచ్చుకు పోయింది. అంతే దానితో ఆయన నేలకూలారు. తనలో ఆఖరిశ్వాస ఆడేవరకూ ఆయన వెన్నుచూపక, శత్రుమూకల మధ్య వీరవిహారంచేస్తూ వారి స్థావరాలను ఛిన్నాభిన్నం చేసి, తన విధ్యుక్తధర్మ నిర్వహణకు జీవితాన్ని అర్పించారు. కాశ్మీర్ యుద్ధరంగంలో కీ.శే. పీరూసింగ్ ప్రదర్శించిన అపూర్వ ధైర్యసాహసాల ప్రశంసాచిహ్నంగా, వీరాగ్రేసరులకు బహూకరించబడే ఉత్తమ పతకం పరమ వీర చక్రాన్ని భారత ప్రభుత్వం ఆయన పేరిట బహూకరించింది.

డాక్టర్ రాధాకమల్ ముఖర్జీ

(లక్నో విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షుడు)

కొన్ని సంవత్సరాల నుంచీ విశ్వవిద్యాలయాలలోను, కళాశాలలలోను, అశాంతి అనేది ఒక అంటువ్యాధివలె పరిణమించింది- అధ్యాపకులు, పరిపాలకాధికారులు, విద్యాసంస్థలపట్ల నిరసనగా సమూహ ప్రదర్శనలు, ప్రత్యక్ష చర్యలు, క్రమశిక్షణారహితమైన ప్రవర్తన, యీ అశాంతికి దారితీశాయి- ఈ చర్యలన్నీ విద్యార్థుల నైతిక శక్తిని క్షీణింపచేస్తున్నందువలన యువజనులు భవిష్యత్తు పౌరసత్వ బాధ్యతలను నిర్వహించడానికి తగినట్టుగా విద్యాసంస్థలు శిక్షణ ఇవ్వడము లేదని, దేశంలోని విద్యావేత్తలు, పరిపాలనా దక్షులు భయపడుతున్నారు.

విద్యార్థులలోక్రమశిక్షణ, నైతిక శక్తి, కళాశాలలలోను, విశ్వ విద్యాలయాలలోని సాంఘిక భద్రతల మీద ఆధారపడివుంటాయి. ఉన్నత ఆదర్శాలు, ఉన్నతమైన నైతిక విలువలు వుంటేనే, పైరెండు ఆచరణలో సాధ్యమవుతాయి. విజ్ఞాన తృష్ణ, పరిశోధనాకృషి అధ్యాపకులలో సన్నగిలితే, ఆ విశ్వవిద్యాలయము, విద్యానిలయమే కాదు. కంచే చేను మేస్తే విద్యార్థులలో భక్తి, విధేయతలు ఎక్కడనుంచి వస్తాయి? విద్యార్థిసమూహాలు ఎంత అల్లరి చేసినా, సచ్ఛీలము, ఉన్నత విద్యాసంపదగల అధ్యాపకుడు వారిని అదుపులోకి తెచ్చి, వారిని మంచిమార్గంలోకి తీసుకురాగలడు- అందువల్ల విజ్ఞానకృషీ, ఉత్తమ ఆదర్శాలు అత్యున్నత స్థాయిలో అమలు జరిగితే, విద్యార్థులలో క్రమశిక్షణ, విద్యాప్రావీణ్యం తప్పక పెంపొందగలవు అంతకుమించి వేరు మార్గం లేదు.

భారతదేశంలోని విద్యాసంస్థలలో ఎక్కువభాగం అనేక తరాల క్రిందట పశ్చిమ యూరప్‌లో గల పబ్లిక్ స్కూళ్ళ పద్ధతిలో నెలకొల్పబడినవే. ఆ పబ్లిక్ స్కూళ్ళ ప్రధాన లక్ష్యం శిక్షణపొందిన సివిల్ ఉద్యోగులను, పరిపాలనాదక్షులను తయారుచేయ

ప్రపంచ వైజ్ఞానిక సమితి కార్యకలాపాలలో భారత దేశం పాత్ర

ప్రపంచ వైజ్ఞానిక సమితి నెలకొల్పబడినప్పుడు అందులో సభ్యత్వం గల దేశాలలో భారత దేశం ఒకటి. ఆ సమితి కొనసాగిస్తున్న అన్ని కార్యకలాపాలలోను భారత దేశం యొక్క ప్రభావం స్పష్టంగా కన్పిస్తూనే వున్నది. భారత దేశం, వైజ్ఞానిక సమితి సంయుక్తంగా భారత దేశంలోని విద్య, వైజ్ఞానిక, సాంస్కృతిక రంగాలలో అమలు పరిచిన కార్యక్రమాలను గురించి విదేశాలలో వైజ్ఞానిక సమితి నిర్వహించిన కార్యకలాపాలకు భారత దేశం యిచ్చిన తోడ్పాటును గురించి యీ వ్యాసం వివరిస్తున్నది.

1946 వ సంవత్సరంలో ప్రపంచ వైజ్ఞానిక సమితి నెలకొల్పబడిన ప్పుడు జరిగిన సమావేశంలో భారత ప్రతినిధి శ్రీమతి రాజకుమారి అమృత కౌర్ మాట్లాడుతూ "ఈ క్రొత్త సంస్థ శాంతి, సత్యాల అన్వేషణకు తీవ్రమైన కృషి కొనసాగించాలి" అన్నారు. పవిత్రమైన పై రెండు లక్ష్యాలను సాధించడానికి సభ్యులందరూ శక్తివంచన లేకుండా కృషి చేయగలరని తాము హామీ ఇస్తున్నామని కూడా శ్రీమతి అమృతకౌర్ పేర్కొన్నారు. అప్పటి నుంచీ ప్రపంచ వైజ్ఞానిక సంస్థ కొనసాగించిన వివిధ కార్యకలాపాలలోను భారత దేశం నిర్వహించిన పాత్రపై హామీని కార్యరూపంలోకి తెచ్చిన దని చెప్పాలి.

ప్రపంచ వైజ్ఞానిక సంస్థ స్థాపన నుంచీ సభ్యత్వంగల దేశాలలో ఒకటైన భారత దేశం సుమారు 10 సంవత్సరాలకుపైగా ప్రపంచ వైజ్ఞానిక సంస్థ కార్యకలాపాలలో అతి ప్రముఖ పాత్రను నిర్వహిస్తున్నది. 1949వ సంవత్సరంలో ఒక తాత్కాలిక జాతీయ సంఘం తొలిసారిగా సమావేశమైనది. 1952 జూలైలో ప్రపంచ వైజ్ఞానిక సంస్థ యొక్క భారత జాతీయ సంఘం శాశ్వతంగా భారత విద్యామంత్రి శ్రీ మౌలానా అబుల్ కలాం ఆజాద్ అధ్యక్షతక్రింద నెలకొల్పబడింది.

భారత దేశం యొక్క ప్రభావం

ప్రపంచ వైజ్ఞానిక సంస్థ యొక్క అన్ని కార్యకలాపాలలోను భారత దేశంయొక్క ప్రభావం పూర్తిగా కన్పిస్తున్నది. విద్యా రంగంలో సాధింపబడిన అభ్యుదయం ఉదాహరణగా తీసుకోవచ్చును. దక్షిణ ఆసియా, పసిఫిక్ ప్రాంతాల ఉచిత నిర్బంధ విద్యా విషయక ప్రాంతీయ సమావేశం 1952 డిసెంబరులో బొంబాయిలో భారత దేశం అతిథ్యం క్రింద జరిగింది. నిర్బంధ విద్య, మహిళల విద్య, గ్రామీణ అధ్యాపక శిక్షణ మొదలైన విషయాలలో భారత విద్యావేత్తలు రచించిన వ్యాసాలను ప్రపంచ వైజ్ఞానిక సంస్థ ప్రచురించింది. ప్రపంచ సామరస్య సాధనకు భారత విద్యా సాంస్కృతిక సహకార సంస్థవారు విద్యావిషయాలపై ఒకగ్రంథాన్ని రచించారు.

గ్రామీణుల జీవన వ్యయ ప్రమాణాలను పెంపొందించడానికి లక్షించబడిన ప్రాథమిక విద్య విషయంలో భారత దేశం ప్రపంచ వైజ్ఞానిక సమితి ప్రదర్శించిన సహకారం పూర్తిగా ఫలించింది. మైసూరు రాష్ట్రం రూపొందించిన వయోజన విద్యాకార్యక్రమం ఒక అంతర్జాతీయ విద్యావేత్తల బృందాన్ని ప్రాథమిక విద్యానాయకులుగా తరిఫీదు పొందడానికి విశేషంగా ఉపకరించింది. 1952 లో మైసూరులో ఇద్దరు భారతవిద్యావేత్తలు, కెనడా దేశానికి చెందిన ఒక చిత్రకారుడు, బ్రిటనుకు చెందిన ఒక గ్రంథ ప్రచురణ కర్త దృశ్య విద్యా పరికరాల ఉపయోగాన్ని గురించి శిక్షణ తరగతులను నిర్వహించారు. ఆ జట్టువారు అంతకు పూర్వం ఢిల్లీలోని కేంద్ర విద్యాసంస్థలో అట్టి ప్రదర్శనాన్ని యిచ్చారు.

వైజ్ఞానిక కార్యక్రమాలు

ప్రపంచ వైజ్ఞానిక సమితి నిర్వహించిన వివిధ వైజ్ఞానిక కార్యక్రమాలలోకూడా భారతదేశంప్రముఖ పాత్రను నిర్వహించింది. ఆగ్నేయాసియాప్రాంతంలో వైజ్ఞానిక పరిశోధనలకు సౌకర్యాలు కల్పించడానికి 1948లో ఢిల్లీలో ప్రపంచ వైజ్ఞానిక సమితి ఒక ప్రత్యేక కార్యాలయమును నెలకొల్పింది- 1943 లో భారత ప్రతినిధివర్గం కృషి ఫలితముగా అనావృష్టి, మండలాభివృద్ధి కార్యక్రమం ప్రారంభించబడింది. భారతదేశం ఎడారి ప్రాంతాలలో వాయుశక్తిని, సూర్యశక్తిని వినియోగాల విషయమై నిర్వహించబడిన గోష్ఠిని ప్రపంచ వైజ్ఞానిక సమితి, భారతదేశంసంయుక్తంగా ఏర్పాటు చేశాయి. అనావృష్టి ప్రాంతాలలోని ప్రముఖ సమస్యల పరిష్కారానికి సహాయంచేయడానికి ప్రపంచ సమితి యిప్పుడు విశేషంగా కృషి చేస్తున్నది. ఈజిప్టునుంచి ఆసియా మీదుగా సింహళం వరకూ యీ విషయమై పరిశోధనలు, ప్రయోగాలు, విద్యాప్రచారం కొనసాగించబడతాయి. ఈసంవత్సరం న్యూఢిల్లీలో జరుగనున్న సర్వసభ్య సమావేశం యీ కార్యక్రమం ఆమోదించబడితే, ఆ కార్యక్రమములో ఎక్కువ భాగం భారతదేశంలోనే అమలుజరుగుతుంది.

వైజ్ఞానిక రహస్యాలను ప్రజోపయోగంకోసం సమర్థవంతంగా వివరించినవారికికటక్‌లోనిప్రముఖ పారిశ్రామికవేత్త బి. శ్రీ పట్నాయక్ కళింగా బహుమానం ఏర్పాటు చేసినందున వైజ్ఞానిక విషయాలలో భారతదేశంయొక్క ఆసక్తి ప్రస్ఫుటము అవుతున్నది. 1952 నుంచి ఆ బహుమానం ఫ్రాన్సుకు చెందిన ప్రిన్స్‌లూ యీ బ్రోగ్లీ, బ్రిటనుకు చెందిన జూలియన్ హక్సులీ, అమెరికాకు చెందిన వాల్డిమియర్ కెంప్ఫెర్ట్, వెనీజులాకు చెందిన డాక్టర్ పీసూనర్‌కు బహూకరించబడింది.

సాంఘిక విజ్ఞాన రంగములో ప్రముఖ అమెరికన్ సాంఘిక విజ్ఞాన వేత్త గార్డినర్ మర్ఫీ, భారతదేశములో పరిశీలనలు సాగించి 1953 లో ఒక గ్రంథాన్ని రచించారు. ఆగ్నేయాసియాలోని పారిశ్రామిక పురోభివృద్ధి కృషిలోని సాంఘిక లక్షణాలను గురించి పరిశోధనలుజరపడానికి ప్రపంచ వైజ్ఞానిక సమితి యీ సంవత్సరం కలకత్తాలో ఒక కేంద్రాన్ని నెలకొల్పింది-

సాంస్కృతిక కార్యక్రమాలు

దక్షిణ ఆసియాలోను, భారత దేశంలోను వయోజన విద్యారంగములో గ్రంథాలయాల అభివృద్ధిని సాధించడానికిగాను 1951 లో ప్రపంచ వైజ్ఞానిక సమితి భారత దేశాలు సంయుక్తంగా ఢిల్లీ పబ్లిక్ లైబ్రరీని నెలకొల్పాయి. ఈ గ్రంథాలయం లాటిన్ అమెరికాలోను, ఆఫ్రికాలోను యిట్టి కార్యక్రమాలు అమలుజరపడానికి ఆదర్శపాఠయముగా తీసుకోబడింది. నేటి ప్రపంచములోని సాంస్కృతిక పురోభివృద్ధి కలాపాలు, విద్యారంగంలో అభ్యుదయం మొదలైన విషయములపై భారతదేశం గ్రంథాలను రచించింది. మహాత్మాగాంధీ బోధనలపై ఒక గోష్ఠిని నిర్వహించింది. ప్రపంచ వైజ్ఞానిక సంస్థ కళాపోషణలలో అజంతా చిత్రాల సంపుటి ఒకటి.

ప్రపంచ వైజ్ఞానిక సమితి ప్రత్యేక పెట్టిన నగదు కూపనుల కార్యక్రమం భారతదేశంలోనే ఎక్కువగా అమలు జరిగింది- ఆ కూపన్లు అంతర్జాతీయ కరెన్సీక్రింద వుపయోగించవచ్చును. కఠిన మారకం దేశాలనుంచి పుస్తకాలు కొనుక్కోడానికి, విద్యాచలన చిత్రాలను చూడడానికి, వైజ్ఞానిక పరికరాలను కొనుక్కోడానికి ఆ కూపనులను వాడుకోవచ్చును- భారతదేశానికి 880000 డాలర్ల విలువగల కూపనులు కేటాయించబడ్డాయి.

సాంకేతిక సహాయం

భారతదేశంలో వైజ్ఞానిక పరిశోధనలలో శిక్షణ సౌకర్యా కల్పించడానికి ప్రపంచ సమితి విశేషంగా తోడ్పడింది. భర్గవూరు ని భారత సాంకేతిక విద్యా సంస్థకు అంతర్జాతీయ ప్రవీణులను సమకూర్చింది. బొంబాయిలోని ప్రాంతీయ సాంకేతిక సంస్థలో అంతర్జాతీయ ప్రవీణులు కృషి చేయగలరు. కేంద్ర జల విద్యుచ్ఛక్తి పరిశోధన కేంద్రంలో ప్రపంచ వైజ్ఞానిక సమితి ప్రవీణులు కృషి చేస్తున్నారు. ఢిల్లీలో భారత జాతీయ వైజ్ఞానిక పత్రాల కేంద్రాన్ని నెలకొల్పడానికి కొందరు సలహాదార్లను పంపింది. 1955 ఆఖరుకిఆ కేంద్రంలో 5,000పత్రాలు సేకరించబడి, సాలీనా 500 అనువాదాలు సాగించబడతాయి.

ప్రస్తుతం భారత దేశంలో ప్రపంచ వైజ్ఞానిక సమితికి చెందిన 8 మంది ప్రవీణులు పని చేస్తున్నారు. ఆఫ్ఘనిస్తాన్, బ్రాజిల్, ఇండోనీషియా ఇరాక్, లైబీరియా, లిబియా, ఫిలిప్పీన్సులలో ప్రపంచ వైజ్ఞానికసమితి నిర్వహిస్తున్న సాంకేతిక కార్యక్రమాలలో పది మంది భారతీయులు పని చేస్తున్నారు.

ప్రాచీనకాలంలో భారతదేశాన్ని సందర్శించినరష్యన్‌యాత్రికులు

అనేక శతాబ్దాలనుండీ రష్యన్ ప్రజలు భారతప్రజలపట్ల, వారి ప్రాచీనసంస్కృతిపట్ల గొప్పశ్రద్ధాసక్తులు, సుహృద్భావము కలిగి వున్నారు.

త్వెర్‌నగర వర్తకుడైన అఫనసీ నికితిన్, భారతదేశానికివెళ్ళిన మొట్టమొదటి రష్యన్ యాత్రికు డన్నది తెలిసినవిషయమే కాకసస్, పెర్షియా, ఇండియన్ సముద్రంమీదుగా తన దీర్ఘప్రయాణంలో అనేక కష్టాలను దాటి, రకరకాల అనుభవాలను పొంది 1469 మే నెలలో భారత దేశానికి చేరుకున్నాడు. ఈదేశాన్ని సందర్శించిన మొట్టమొదటి యూరోపియన్లలో ఈయనొకడు, ఆయన తాను ఆరేళ్ళపాటుచేసిన పర్యటనలనుగురించి "మూడు సముద్రాల యాత్ర" అనేపుస్తకంలో వివరంగా వ్రాశారు- 15 వ శతాబ్దపు ద్వితీయ భాగంలో భారతదేశ పరిస్థితిగురించి అధ్యయనం చేసే విద్యార్థులకు యీ పుస్తకం యిప్పటికీ ఒక మూలాధారంగావుంది.

భారతదేశంలో వ్యాపార దౌత్య రాజకీయ, సాంస్కృతికసంబంధాలు నెలకొల్పుకోడానికి రష్యా తరుచుగా తీవ్ర ప్రయత్నాలుచేయడం 17 వ శతాబ్దిలో మొదలైంది- 1697 లో ఎస్- మాలెంకీ వాయకల్వానరష్యన్ రాయబారులు నికితిన్ వెళ్ళినదారినే అనుసరించి భారతదేశాన్ని చేరుకోగలిగారు- మొగల్‌చక్రవర్తి ఔరంగజేబు యీరాయబారులను సత్కరించారు. వారికిముఖ్యమైన వాణిజ్య సౌకర్యాలు లభించగా భారత దేశంలో వారు నాలుగేళ్ళపాటు వున్నారు- ఆకాలంలో యీరష్యన్ యాత్రికులుఢిల్లీమధ్యయుగపు భారతీయ వాస్తుశిల్పకళకు నిలయమైన ఆగ్రానగరాలతోసహా అనేకనగరాలనుసందర్శించారు. ఆవిధంగా 17 వ శతాబ్దాంతానికి రష్యా భారతదేశాల మధ్య ప్రత్యక్ష దౌత్య రాజకీయ, వాణిజ్య సంబంధాలు స్థాపించబడ్డాయి.

1763-1764 లో భారతదేశంలో తనపర్యటన గురించిన ఎస్ప్రాలు బయడినోవ్ వ్రాసుకున్న నోట్సు ప్రాచీన లిఖితపత్ర భాండారంలో యిటీవల కొద్దిమాసాలక్రితం కనుగొనబడ్డాయి. ఆయనొక బ్రిటిష్ యుద్ధనౌకలో అక్కడికి వెళ్ళేడు. బ్రిటన్‌నుండి ఆఫ్రికాకు దక్షిణంగా చుట్టుతిరిగివెళ్ళిన రష్యన్లలో ఈయన మొదటివాడు. కుతూహలపరుడైన యీనావికుడు తాను పరిశీలించిన వాటినిగురించి ఒకడైరీలో వ్రాసుకున్నాడు- ముఖ్యంగా పెద్ద బొంబాయి రేవునుగురించి, భార ప్రజల జీవిత విధానంగురించీ, ఆ కాలాలగురించీ వివరంగా వ్రాశాడు. అప్పటికేవలసనంకళ్ళలో వున్న భారతీయులకు మిత్రుడైన పాలుబాయరినోవ్ స్వయంగా వ్రాసినడైరీఅది. 1774 లో, ఎఫ్- ఎస్- ఎఫ్రిమోవ్‌అనే ఒకపదాతిదళ సార్జంట్ ఓరెంబర్గ్ స్టెప్పీల సరిహద్దులలోని సైన్యంలో పనిచేస్తుండగా ఖైదీగా పట్టుబడి బుఖారాకు పంపివేయబడ్డాడు. అయితే తరువాత కొద్దినంవత్సరాలకు ఆయన ఖైదునుండి తప్పించుకుని బుఖారారాయబారిసేషంలో ఖైబ్రానాకు పారిపోయాడు- దగ్గరి దారిన తనదేశానికి తిరిగివెళ్ళలేక ఎఫ్రిమోవ్ అతికష్టంమీద భారత దేశం చేరుకున్నాడు. మధ్యఆసియా నుండి బయలుదేరి కారాకోరమ్, పశ్చిమహిమాలయ పర్వతాలనుదాటి భారతదేశానికి వెళ్ళినమొట్టమొదటి యూరోపియన్ ఈతడే.

ఆయన కాశ్మీరుకూ, ఢిల్లీ, తదితర నగరాలకూవెళ్ళేరు; ఆయన గంగానదిమీద ప్రయాణంచేసి, చివరికి ఎలాగో కలకత్తాలో ఓడఎక్కి, పాలుబయరినోవ్‌వచ్చిన సముద్రమార్గాన్ని అనుసరించి 1782 లో బ్రిటన్‌గుండా రష్యాకు తిరిగివచ్చారు. ప్రాచ్యంలో తనఅనుభవాలను ఎఫ్రిమోవ్ "తూర్పుదేశాల పర్యటనలు" అనేపుస్తకంలో వ్రాశారు; యీ పుస్తకం స్వల్పకాలంలోనే అనేక ప్రచురణలు ముద్రింపబడ్డాయి.

గెరసిమ్ లెబెదెవ్ భారత దేశంలో చాలకాలంపాటువుండడం రష్యన్- భారతీయ సంబంధాల అభివృద్ధికిముఖ్యంగాఫలప్రదమైంది. ఈయన అసాధారణమైన బహుముఖ ప్రతిభగలవాడు- ఈయన గొప్ప సంగీత విద్వాంసుడు, పశ్చిమయూరప్‌లో జనప్రదంగా పర్యటించిన పిమ్మట 1785 లోఆయన భారత దేశానికివచ్చాడు. ఆయన మద్రాసు, కలకత్తా నగరాలలోకూడా సంగీత కచేరీలుచేసి ఎంతో మెప్పు పొందేడు- కలకత్తాలోఆయన ప్రఖ్యాత బెంగాల్ డ్రామాథియేటర్‌ను ప్రారంభించాడు.

భారతీయప్రజల భాషలనేకం నేర్చుకుని యీరష్యన్ కళాకారుడు యూరోపియన్ గ్రంథకర్తల నాటకాలను చాలవాటిని యీథియేటర్ కోసమై అనువదించాడు- భారత దేశంలో తానుగడిపిన పన్నెండేళ్లలోనూ లెబెదెవ్ కళాకార్యకలాపాలు సాగించడమేకాక, భారత దేశ చరిత్రనూ, తత్వశాస్త్రాన్నీ, ప్రాచీన భారతీయ భాషలను క్షుణంగా అధ్యయనం చేశాడు- యూరప్‌కు తిరిగివచ్చిన పిమ్మట ఆయన భారతీయ వ్యాకరణం గురించీ, భారతీయ సంస్కృతి గురించీ అనేక గ్రంథాలు రచించాడు, అవిబాగా ప్రసిద్ధిపొందేయి- లెబెదెవ్ సెంట్‌పీటర్స్‌బర్గులో ఒక భారతీయ భాషాముద్రణాలయాన్ని నెలకొల్పి, మాదేశంలో భారతీయ విద్యాధ్యయనానికి గట్టి పునాది వేశాడు.

19 వ శతాబ్దంలో భారత దేశానికి రష్యన్‌యాత్రికులసంఖ్య మరింత ఎక్కువైంది- ఈశతాబ్దపు ఆరవ దశాబ్దంలో, పాశ్చాత్యవిద్యను అధ్యయనం చేసేవాడూ, ప్రతిభావంతుడైన రచయిత, చిత్రకారుడూఅయిన ఎ- సాల్టికోవ్ భారతదేశాన్ని రెండుసార్లు సందర్శించారు- కార్ల్ మార్క్స్ సాల్టికోవ్ పుస్తకాలనుండి అనేకసార్లు ఎత్తివ్రాశారు.

సాల్టికోవ్ తరవాత, చిత్రకారులైనవి. వెరెష్చిగిన్, ఎన్. కరమ్‌జిన్‌లు భారతదేశానికివెళ్ళేరు. ఈ అద్భుతదేశాన్నీ, భారత జాతీయ విముక్తి ఉద్యమాన్ని బ్రిటిష్ వలస రాజ్యాధిపతులు అణచివేసిన విషాదకర ఘటనలనూ స్పష్టంగా ఉన్నదున్నట్లుగాతన చిత్రాలలోచిత్రించాడు వెరెష్చిగిన్

సెంట్‌పీటర్స్‌బర్గు విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ అయిన ఐ- మినయెవ్ గతశతాబ్దానికిచెందిన అత్యంత ప్రముఖ భారతీయ విద్యాధ్యయనవేత్త; ఆయన వెరెష్చిగిన్‌లో బాటే భారత దేశంలోఉన్నారు. ప్రొఫెసర్ మినయెవ్ ప్రాచీన, నూతనభారతీయ భాషలలోనూ, మొత్తంమీద భారతీయ చరిత్రలోనూ ప్రవీణుడు- తమదేశ ప్రాచీనభాషలను అధ్యయనంచేసే భారతీయ విద్యార్థులు కూడా ఆయనరచించిన గ్రంథాలను ఉపయోగిస్తారు.

19వ శతాబ్దంలో భారతదేశంలో పర్యటించిన ప్రముఖులలో పి- పాషినోకు ప్రత్యేకస్థానముంది; ఈయనను గురించి యిప్పటు అన్యాయంగా మరచిపోవడంజరిగింది- ఉత్సాహపరుడైన ప్రాచ్యవిద్యాధ్యయనవేత్త, స్వార్థరహితుడైన అన్వేషకుడు, పాశ్చాత్యభాషలలో గొప్పప్రవీణుడూ అయిన పాషినో ఇరాన్, బర్మా, చైనాలతోసహా అనేకప్రాచ్య దేశాలలో పర్యటించారు. ఆయన భారత దేశానికి మూడుసార్లు వెళ్ళేరు. పాషినో ఆరోగ్యం మంచిదికాకపోయినా, ఆయన కుంటివాడైనా భారతదేశం, ఆఫ్ఘనిస్థాన్ అడవుల గుండా ఆయన ధైర్యంగావెళ్ళేరు.

వెర్నిసెవ్‌స్కీ, డోబ్రొల్యుబోవ్, తదితర కిప్లవప్రజా స్వామిక వాదులకు మిత్రుడైన ఈయన తన జీవితమంతా అనేక కష్టాలనుభవించారు; జారిస్టు అధికారులు ఆయనను చాల అవస్థలుపెట్టేరు. తన కున్న కాస్త ఆరోగ్యాన్ని నిరంతర యాత్రలలో పోగొట్టుకుని, చనిపోవడానికి చాలకాలంముందునుండే పక్షవాతంతో బాధపడి పాషినో 1891 లో పీటర్స్‌బర్గులోని ఒకశరణాలయంలో మరణించారు- కాని, తమ గాఢమిత్రుడైన ఆయనపేరు భారత ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోయింది.

గత శతాబ్దాంతంలోనూ, యీ శతాబ్దారంభంలోనూ భారత దేశాన్ని సందర్శించిన యాత్రికులూ, శాస్త్రజ్ఞులలో ఐ. నోవిట్‌స్కీ, ప్రఖ్యాత రష్యన్‌ప్రకృతి శాస్త్రజ్ఞుడైన ఎ- క్రాస్నోవ్, అకెడెమిషియన్ ఎఫ్- ష్చెర్బట్‌స్కీలను పేర్కొనాలి. ప్రథమ ప్రపంచయుద్ధ సమయంలో భారత దేశయాత్రలు తగ్గిపోయాయి కానిఅప్పటికీ రష్యన్ విజ్ఞానశాస్త్ర పరిషత్తుకుచెందిన నరవర్గశాస్త్ర పరిశోధనా బృందమొకటి ఆ దేశంలో నాలుగేళ్ళపాటువుండి, అనేక అమూల్యవిషయాలను సేకరించింది.

భారత ప్రజలపట్ల యీ రష్యా రాయబారులందరికీ స్నేహభావం వుండడంవల్ల వారు భారతదేశం గురించి సమగ్రపరిశీలన చేయగలిగారు; మహత్తర భారతీయ సంస్కృతినిగురించి అత్యంత ప్రతిభావంతులూ, శ్రమ శీలురూ అయిన భారతీయులగురించీ ప్రపంచానికి ఎక్కువగా తెలియజెయ్యగలిగారు- ("సోవియెట్ స్కాయాలో స్త్రియా" పత్రికలో జి. కురిలెంకో వ్రాసిన వ్యాసంనుండి).

ధర హెచ్చింపబడినది.

ఆలిండియా ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ (కాలరీ వివాదములు) అవార్డు అమలు జరుపుటవలనను, స్టీమ్ కోల్, ముడిపదార్థముల ధరలు హెచ్చించుటవలనను, మరియు ఖర్చులు అధికముగా హెచ్చగుటవలను. "ఎ" గ్రేడు కోల్ సైట్ అమ్మకపు ధర తిరిగి హెచ్చించవలసివచ్చినదని తెలుపుచున్నాము.

ప్రస్తుతముకంటె ఉత్పత్తి ధరలు ఎక్కువగా ఉన్నందున తిరిగి యీ సహజమయిన హెచ్చింపుచేయబడినది.

1956 సెప్టెంబరు 7 వ తేదీ నుండి ఈ క్రింది ప్రకారము నూతన ధరలు అమలులోనికి తేబడును.

1. 1/2 టన్ను అంతకు ఎక్కువకొను, చిల్లర వ్యాపారులు, డిపోదారుల అందరికి టన్ను రు. 117/- వారి ప్రదేశములకు చేర్చబడును.
2. డిపోలవద్ద చిల్లర కొనుగోలుదారుల అందరికి. క్వాటాకు రు. 6/8/- లేక 1/2 క్వాటా సంచికి రు. 3/4/- లేక రు. 1/- కి 17 పౌండ్లు

ఇకముందుకూడ మా పోషకులు తమ అభిమానమును చూపి పొగలేని కోల్ సైట్ పురోభివృద్ధికి, జాతీయసేవకు సహాయపడగలరని భావించుచున్నాము. పరిస్థితులు అనుకూలముగా ఉన్నట్లయిన "ఎ" గ్రేడు కోల్ సైట్ ధర తగ్గించబడును.

డైరెక్టర్

(Saba) రీజనల్ రీసర్చి లేబరేటరీ.

డబ్బు మిగల్చటానికి ప్రతేది ఇంటివద్దనే కుట్టండి



ఉషా కుట్టు యంత్రము

తయారు చేయు వారు ది జై ఇంజనీరింగ్ వర్క్స్

కలకత్తా

హైదరాబాదు కొరకు సోల్ ఏజెంట్లు

నాథూ లాల్ జీ

రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్ (ఫోన్ 6415)

గౌ. పాండ్రి హైదరాబాదు. ద (ఫోన్: 5118)

ప్రతి ముఖ్యపట్టణము, జిల్లాలో ఏజంట్లు

2 వ వారము.

సోమవారము 10 వ తేది నుండి గురువారము 13 వ తేదీవరకు సా॥ 2.30 గం॥ ప్రత్యేక మ్యాటినీ-

విజయా ప్రొడక్షన్స్

పాతాళ - భైరవి

(తెలుగు) క్రొత్త కాపీ.

అశోక్ హైద్రాబాద్.

గమనిక: ఈ థియేటరునందు ప్రతిసోమవారము నుండి గురువారము వరకు ప్రత్యేక మ్యాటినీ గలదు.

సెప్టెంబరు 13 వ తేదీ నుండి విడుదల.

రతన్‌జ్యోతివారి వినోద రస చిత్రము

'పేక్-ఛిల్లి'

తారలు - శ్యామ, మహిపాల్, కాము, బి. ఏన్. వ్యాస్, భగవాన్, మరియు ఆగ.

మినర్వా సికింద్రాబాద్. యాకుత్‌మహల్ హైద్రాబాద్.

తాజ్‌మహల్ మల్లేపల్లి.

శ్యామ్‌సుందర్ పిక్చర్స్ విడుదల.

4 వ సంయుక్త వారము.

ప్రజలు, ప్రేక్షకుల, మన్ననలుపొందిన మహత్తర చిత్రము

బ్లాక్ & వైట్ ముమీస్ వారు సమర్పించు

"పాకెట్ మార్"

తా॥ దేవానంద్, గీతాబాలి, నాదిర, సుందర్, గోప.

అశోక్ హైద్రాబాద్. మనోహర్ సికింద్రాబాద్.

నేడు 2 ఆటలు: 6 30, 9-30 గం॥

(Cima.) (రాజశ్రీ విడుదల)

నేటిరాత్రి నేటిరాత్రి

రాణి పిక్చర్స్ 'ఆస్తిక్'



తారాగణం: సాహుమోదక్, పారో, మీనాక్షి, బి ఎస్. వ్యాస్, రమేష్‌కుమార్, జోషి.

ఒకే వర్యాయము:

రాయల్ హైద్రాబాద్ & మినర్వా సికింద్రాబాద్.

నేడు 2 ఆటలు:- సా॥ 6-30, 9-30.

Trupix. శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

4 వ సంయుక్త వారము.

అద్భుత సాహసకృత్యములతో నిండిన వినోదరస చిత్రము.

శంకర్ ప్రొడక్షన్స్ "సదారమ"

(తెలుగు)

తారాగణం: ఎస్. జానకి, ముళ్ళపూడి, రేలంగి, కాకి.

చిత్రా సికింద్రాబాద్. రాహత్ హైద్రాబాద్.

(Trupix) కర్నాటక ఫిలిమ్స్ విడుదల.

నేటిరాత్రి నేటిరాత్రి

ఆల్ ఇండియా పిక్చర్స్

'అన్‌జాన్'

తారాగణం:- వైజయంతిమాల, ప్రదీప్‌కుమార్, జీవన్, ముబారక్, జానీవాకర్, మమ్మి, హెలెన్.

దర్శకత్వం: ఎమ్. సాదిక్. సంగీతం: హేమంతకుమార్

జెమ్‌ఖుద్ మహల్ హైద్రాబాద్. కమల్ హైద్రాబాద్.

జనరల్ ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటింగ్ కం. రాజేశ్వర్ సికింద్రాబాద్.

Trupix విడుదల.

27 వ సంయుక్త వ్యాపారము.

విజయలక్ష్మి అమీర్ పేట.

లక్ష్మీ ప్రొడక్షన్సు వారి

ఇలవేలుపు

పూర్ణారిలీజ్.

నౌనెహాల్ గ్రైప్ వాటర్

పిల్లల కిందిబాధలలో ఉపయోగపడును.

- మలబద్ధకం
- అపచనం
- పొటపోయడం
- ఏరోచనాలు
- పండ్లు వచ్చుట
- యకృతము తిత్తి పెరుగుట
- నిద్రలోభయపడుట
- నోరు వచ్చుట
- సొట్టకారుట
- దాహం

నౌనెహాల్ చేబీటానిక్

పిల్లలకిందిబాధలలో ఉపయోగపడును.

- శారీరిక దౌర్బల్యం
- బాలక్షయ
- ఏమూకలు మెత్తబడుట
- ఎగుళ్ళువాయుట
- రోగానివారిలా మంతర దౌర్బల్యం
- గజ్జి
- బొళ్ళవాపును
- నోరువచ్చుట
- పడిశము-చలి

అసాహుడ్ అండ్ కంపెని

హుమాయున్ నగర్ ఖానా (ఆంధ్ర) ఉత్పత్తిదారులు



ఈ క్రింది స్టేషన్లనుండి పఠాన్‌కోట్‌ద్వార శ్రీనగర్‌కు

రైలుపైన మొదటి, రెండవ తరగతుల సింగిల్ ఫేర్ 1½. మూడవ తరగతి సింగిల్ ఫేర్ 1½ మరియు రోడ్డు పై సీటుకు రు. 27/- కన్సెషనల్ రైలు కమ్ రోడ్ రిటర్నుటికెట్లు యివ్వబడు చున్నవి.

టికెట్లు 1956 అక్టోబరు 31 తేదీవరకు యివ్వబడును.
ప్రయాణము మొదలుపెట్టిన తేదీనుండి 3 మాసములవరకు చెల్లును.

పిల్లలకు :- రైలు ప్రయాణమునకు అర్ధచార్జీలు మరియు రోడ్ ప్రయాణమునకు పూర్తి రిటర్నుచార్జీలు.

ఇతర వివరములకు సెంట్రల్ మరియు వెస్టరన్ రైల్వేలకు సంబంధించిన స్టేషను మాస్టర్లనుండి పొందవచ్చును.

సెంట్రల్ రైల్వే స్టేషనులు.	
బొంబాయి వి. టి.	వెగంపేట్.
బైకుల్ల.	హైద్రాబాదు ద.
దాదర్.	కాచిగూడ.
పూనా.	గ్వాలియర్.
నాగపూర్.	భోపాల్.
జబల్‌పూర్.	షోలాపూర్.
అగ్రాకాంట్.	సాగర్.
రాజాకి మండి.	కర్నూల్ టౌన్.
అగ్రా సిటి.	సికింద్రాబాద్.

వెస్టరన్ రైల్వే స్టేషనులు.	
జనరల్ ఆఫీసులు బుకింగ్ ఆఫీసు చర్చిగేట్, బొంబాయి.	
బొంబాయి సెంట్రల్.	జైపూర్.
సూరత్.	రాజ్‌కోట్.
బరోడా.	జామ్‌నగర్.
అహమదాబాద్.	అజ్మీర్.
భావనగర్ టెర్మినస్.	అగ్రా ఫోర్టు.
ఇందోర్.	మహో.

హయిదరాబాదు రాష్ట్ర ఉపాధ్యాయ పండితపరిషత్తు

హైద్రాబాద్, సెప్టెం 9

1956 సం॥ సెప్టెంబరు 14,15 తేదీలలో జరగనున్న రాష్ట్రోపాధ్యాయుల తృతీయమహాసభలో ఉపాధ్యాయ పండితుల పరిస్థితులగూర్చియు, నూతన విద్యావిధానములో మాతృభాషకును, సంస్కృతమునకును నిర్ణయింపబడిన పాఠ్యప్రణాళికనుగూర్చియు చర్చించుటకై తీర్మానములను పంపవలసియున్నందున హైదరాబాదు రాష్ట్ర- ఉపాధ్యాయపండిత పరిషత్తుయొక్క ఉపసంఘసమావేశము తేదీ 9-9-56 ఆదివారము బా॥ 4 గంటలకు ఇసామియాబజారు, చాదరఘాటువుల్ వద్దనున్న శ్రీ వేదవ్యాస సంస్కృత విద్యాలయమునందు జరుపబడును- పరిషదధ్యక్షులు "శిరోమణి"కే పటరాజశర్మగారధ్యక్షతవహింతురు.

హిందీపరీక్షలన్నిటికి శిక్షణ

విజయవాడ, సెప్టెం 9

ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసంఘ కార్యదర్శి శ్రీ ఉన్నవ రామగోపాల కృష్ణయ్యగారు ఇట్లు వ్రాయుచున్నారు:

దక్షిణభారత హిందీప్రచారసభవారును, ఆంధ్రరాష్ట్ర హిందీప్రచారసంఘమువారును నడుపుచున్న రాష్ట్రభాషాప్రవీణ, రాష్ట్రభాషా విశారద, ప్రవేశిక, రాష్ట్రభాష, మధ్యమ, పాఠశిమిక పరీక్షలకుగాను విజయవాడలోని ఆంధ్రరాష్ట్రహిందీ ప్రచారసంఘ కార్యాలయములో శిక్షణ యివ్వబడును. ఉన్నతతరగతుల శిక్షణ ప్రారంభింపబడి నడుపబడుచున్నది. 1957 ఫిబ్రవరిలో జరుగు పై పరీక్షలకుగాను విద్యార్థులు తర్ఫీదుచేయబడుదురు- పైతరగతులలో చేరగోరువిద్యార్థులు యీ సెప్టెంబరు 15వ తేదీలోగా చేరవలయును. వివరములకు ఈ క్రింది అడ్రసుకు వ్రాసి తెలుసుకొనవచ్చును శ్రీ కార్యదర్శి, ఆంధ్రరాష్ట్రహిందీ ప్రచారసంఘము, విజయవాడ-2.

పత్రికా విలేఖరులపై శ్రీ సంజీవరెడ్డి విమర్శ

హైదరాబాద్, సెప్టెం 9

ఆంధ్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డిగారి తేదీనయికడొక విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ పత్రికా విలేఖరులు పట్టణాలు, నగరాలకు ఎక్కువ పబ్లిసిటియిస్తూ, మంత్రుల ప్రసంగాల్ని ఎక్కువగా పేరొస్తాంటారు- గాని గ్రామస్తుల్ని ఎదుర్కొనే సమస్యలకు తగు ప్రాధాన్యము యివ్వరని అన్నారు. దేశంలోని 90 శతి ప్రజలు నివశించే గ్రామాలు దారిద్ర్యం, అజ్ఞానంలో ఉన్నవి, వారి సమస్యలు చాల ఉన్నవి. అయితే వాటికి తగు ప్రచారం లేదు"అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ఇప్పగూడెము గ్రామ పంచాయితి

ఇప్పగూడెం, సెప్టెం 9

సెప్టెంబరు 8 వ తేదీన జనగామ తాలూకా ఇప్పగూడెము గ్రామ పంచాయితి ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి అత్యధిక మెజారిటీతో గెలుపొందాడు- కాంగ్రెసు అభ్యర్థి దీగోజు రామలింగముకు 171 ఓట్లు, కమ్యూనిస్టు అభ్యర్థి ఎం రెడ్డి కృష్ణారెడ్డికి 47 ఓట్లువచ్చినవి.

ఎన్నికలు అయిన తదనంతరము కాంగ్రెసు అభ్యర్థిని గెలుపించుటకు సహాయము చేసిన కార్యకర్తలందరికి గ్రామ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు ప్రత్యేక అభినందనములర్పించిరి.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికా ప్రచారవారము

హైద్రాబాద్, సెప్టెం 9

"ద్వితీయ పంచవర్ష ప్రణాళిక" ప్రచారనిమిత్త మేర్పరుపబడి ప్రచారవారోత్సవములు ఈక్రింది పాఠశాలలయందు జయప్రదముగ జరుపబడెను. ప్రతి పాఠశాలయందును బాలబాలికలు 9 గంటలకు తమ పాఠశాలలనుండి ఊరేగింపుతో కేంద్రపాఠశాలకు చేరిరి. ప్రతికేంద్ర పాఠశాలయందును సమావేశంజరుపబడెను: ఊరేగింపుయందు, పంచవర్షప్రణాళికకు సంబంధించిన పటములు, వర్ణపంపుటములు, చిత్రపటములు ఉపయోగింపబడెను. కేంద్రమందు జరుపబడిన సమావేశాలయందు బాలుర వినోదప్రదర్శనములు, ద్వితీయ పంచవర్ష ప్రణాళికా సంబంధ ఉపన్యాసములు, వ్యాసములపోటీలు జరుపబడెను. పలువురు పురప్రముఖులు హాజరైరి. అనేకచోట్ల అధ్యక్షతీరమును మ్యూనిసిపల్ కౌన్సిలరులు అలంకరించి సభల జయప్రదము గావించిరి.

కేంద్రపాఠశాల రహీంపురం కేంద్రపాఠశాల పేట్లబురుజు కేంద్రపాఠశాల మూసబావులీ కేంద్రపాఠశాల కాల్వగడ్డ [అలియాబాద].

అంగారక గ్రహ పరిశీలన

దక్షిణ ధ్రువం మంచులో కప్పబడ లేదట

కటానియా (సిసిలీ), సెప్టెం 9

అంగారక గ్రహంయొక్క దక్షిణ ధ్రువం మంచులోనే కప్పబడి ఉన్నదని అనుమాన కరగి పోయినటుల ఇంతకు క్రితం చేయబడిన కొందరి ప్రకటనలు సత్య దూరములని కటానియా నక్షత్ర పరిశోధనశాల తెలుపుతున్నది.

ఈ మంచుపొర సాధారణంగా జరుగ వలసిన దానికన్న మూడు నెలల ముందుగానే కరిగి పోవాలని కొందరు నక్షత్ర శాస్త్రజ్ఞులు కలవరపడుతున్నారు. కాని గత శుక్రవారం జరుపబడిన పరిశోధనలు ఇందుకు భిన్నంగా సాక్ష్యాన్ని ఇచ్చినవి. అంగారక గ్రహంలోని ఈ ప్రాంతంలో ఇటీవల చెలరేగిన ఇసుక తుఫానువల్ల మంచు కప్పబడిన భాగం కన్పించలేదు. అందువల్ల పై విధంగా భావించడమైనది. ఇప్పుడు ఈ తుఫాను సద్దుకొన్నది. అంగారక గ్రహంయొక్క వాయు మండలం నిర్మలం అయిన తర్వాత 30 సెంటి మీటర్ల దూరదర్శినిలో పరిశీలించడం జరుగుతుంది.

ఖమ్మం జిల్లాలో ఉపాధ్యాయ ఉద్యోగాలు

ఖమ్మం, సెప్టెంబరు 9

ఖమ్మం జిల్లాలో దాదాపు వంద ఉపాధ్యాయ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నవి. ఇందుకు ఇంటర్వ్యూలు సెప్టెంబర్ 17, 18 తేదీలలో జరుగుతవి.

గ్రంథాలయాల అభివృద్ధి

విద్యావేత్తల అభిప్రాయములు (స్వ. వి.)

హైదరాబాద్, సెప్టెం 9

సెప్టెంబరు 1న ప్రభుత్వ మహిళా కళాశాల, హైదరాబాదునందు ప్రారంభమయిన తృతీయ గ్రంథాలయ మహాసభ అఖిలభారత రాష్ట్రపు ఆఖరు సమావేశముగ పరిగణింపబడి కేంద్ర మంత్రి శ్రీ వి. యస్. ఖాన్ కార్యదర్శి రాష్ట్రపుమంత్రులు రాబోవు అనివార్యపు యోధకాటువట్ల తమ అభిప్రాయములు వెలిబుచ్చిరి. మహిళాకళాశాల మాజీ ప్రిన్సిపాల్ గారు ప్రెసిడెంట్ భవనమునందలి దృశ్యములను పోలియున్నదని ఉత్కంఠిరి. చాన్సలర్ గారు తమ ఉపన్యాసములో ఉర్దూభాష ప్రాశస్త్యమును గూడ ప్రస్తుతించుచు దానిఅభివృద్ధికి ఎట్టిఅంతరాయము కలిగింపరాదని తెలిపిరి- రెండవ పంచవర్షప్రణాళికలో గ్రంథాలయముల ప్రాముఖ్యమునుగుర్తించి ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు స్పష్టముచేసిరి. పబ్లిక్ లైబ్రరీసచట్టము యితర రాష్ట్రముల కాదర్శము కాగలదని ఉద్యమమున కజ్ఞులభవిష్యత్తుకలదని డా॥ మేల్‌కోటే, శ్రీ దిగంబరరావు బిందుగారలు ఆశించిరి. శ్రీ పాతూరి నాగభూషణము ప్రొఫెసర్- కె. వెంకటాచారి, శ్రీ కోదాటి నారాయణరావు, శ్రీ శ్రీనర్ నాయక్‌గారలు లైబ్రరీలకు ప్రత్యేక డైరెక్టరు అవసరమనియు, కమిటీలలో లైబ్రేరియనుల కత్యధిక స్థానములు కేటాయించవలెననియు, ప్రజలలో గ్రంథాలయ భావన అత్యధికము చేయవలెననిరి. శ్రీ గాదిరర్ల హరినరోత్తమరావుగారలు లైబ్రరీ డిప్లొమాకోర్సుల అభినందించుచు వానిని ప్రభుత్వము గుర్తింపవలెననిరి. విద్యాశాఖ డైరెక్టరు డాక్టర్ యస్. రాములాల్ విస్తృతవ్యాప్తి, ప్రజా సహకారమునకు సూచన లిచ్చిరి.

పాఠశాలలు, కళాశాలలు, గ్రంథాలయముల సింపోజియంలో ప్రత్యేక ప్రసంగమునిచ్చుచు కె. లంగానా డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఇల్లిందల శ్రీరామారావుగారు తమ సూచనలిట్లు నివేదించిరి- "1955 లైబ్రరీ చట్టము జయప్రదము చేయుటకు పాఠశాలలు, కళాశాలలలో గ్రంథాలయములు అధునాతనమైన, ఆదర్శమైన పద్ధతులపై నిర్వహింప బడవలెను. డాక్టర్ యస్. ఆర్. రంగనాథన్ సూచించిట్లు పాఠశాలలో గ్రంథాలయము హృదయము వంటిది. అందుచే గ్రంథాలయము సజీవమైన చైతన్యమైన వ్యవస్థగా అభివృద్ధి చెందవలెను. దానికి ముఖ్య సూచనలు 6 విద్యాసంస్థల లైబ్రరీలకు అదనపు గ్రాంట్లు, ఉపాధ్యాయులకు గ్రంథాలయ శిక్షణ, లైబ్రరీ డిప్లొమాకు టీచర్ డిప్లొమా తోసమాన ప్రతిపత్తి, ఉపాధ్యాయుల శిక్షణాలయములలో నిర్బంధనము, లైబ్రరీ సైన్సు ప్రవేశపెట్టుట; విశ్వవిద్యాలయములో అష్టవర్గ చేయుట, మిడిల్, హైస్కూళ్లలో ప్రత్యేక లైబ్రేరియన్ నియామకం, విద్యాశాఖ, విద్యాసంస్థలకు పుస్తకములు యితర గ్రంథాలయ పరికరములను గురించి సూచన లిచ్చుట ముఖ్యమైనవి". విద్యాశాఖకార్యదర్శి శ్రీ సేకు సూధవరావుగారు 3 పిండ్ల కృషిలో తెలుగులో 3 లక్షలు, మరాఠీలో 2 లక్షలు, కన్నడములో 80,000, హిందీలో 30,000, ఉర్దూలో 20,000 పుస్తకములు, రాష్ట్ర విద్యాసంస్థలలో ఉన్నవని తెలిపిరి. డాక్టర్ డి. డి. పంచాకర్ పిల్లలకు శాస్త్రపద్ధతులపై పుస్తకముల నిర్మాణము అత్యవసరమైనదని తెలిపిరి. అలిండియా ప్రైమరీస్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ శేషయ్యగారు పాఠశాలలలో గ్రంథాలయపు పండు దుర్వినియోగము కాకుండ చూచు బాధ్యత అధికారులపై ఉన్నదని వక్కాణించిరి.

పుస్తకముల నిర్మాణము సెషనుకు అధ్యక్షత వహించిన శ్రీ హెచ్. వి. పుల్‌కర్ణిగారు పుస్తకముల నిర్మాణము, పంపకము, వినియోగముపట్ల బాధ్యతలను తెలిపిరి. శ్రీ బి. సీతారామారావుగారు పబ్లిషర్లలో అవినీతిని నిర్మూలించి ఆదర్శమైన ప్రచురణా సంస్థలకు ప్రజా, ప్రభుత్వ సహకారములు యివ్వబడ వలెనని విశదీకరించిరి. శ్రీ ఆర్. యమ్. జోషి గారు (సెంట్రల్ కౌన్సిల్ డైరెక్టరు) ప్రత్యేక లైబ్రరీల ప్రాముఖ్యము దేశ పురోగమనము కృష్ట్యా గుర్తింపవలెననిరి. శ్రీ ఆర్-యస్- పాత్రి దేశమునకంతకు ఒకే రకమైన గ్రంథాలయ విధాన మవసరమనిరి. ఆఖరులో మన పిల్లల వాఙ్మయమును గురించి మిస్. కన్‌వెలో సి. యంగ్ (అమెరికా) అధ్యక్షతను సమావేశము జరిగినది. మిస్. కా సాజి జహాంగీరు పిల్లల మనస్తత్వము అభిరుచుల కనుగుణమైన పుస్తకముల రచన అవసరమనిరి. తీర్మానములనంతరము, శ్రీ యమ్- ఉజ్జాంబ్‌కర్ అభినందనములతో సమావేశము ముగిసెను.

రేడియో

హైద్రాబాద్

+11.0 మీటర్లు (730 కిలోసై)

మంగళవారం, సెప్టెంబరు 11

ఉ॥ 6-50 సుప్రభాత్(రి), 7-00 తె-వా, 7-15 కార్యక్రమ వివరణ వి- అంకయ్య 7-45 క-వా, 8.00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 బాపూరావ్ జోషీ: ఖయాల్ రామ్ కలీ విలంబిత్ (ఏక్‌తాల్) దృత్ (తీన్‌తాల్) 8-45 జకీర్ అలీ : గీత్, ఠుమల్ 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 సుగమ సంగీత్ (రి) 12-50 మ-వా, 1-00 వాద్యగాన్ కార్ (రి) 1-10 ప్రణయాంజలి(రి) 1-50 తె-వా, 2-00ప్రసారసమాప్తి.

3-45 పాఠశాలలకు (హిం. ఉ) 4-15 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 జకీర్ అలీ : గీత్, ఠుమల్ 5-40 హిందూస్థానీ సంగీత పాఠం 6-00 మరాఠీలో కార్యక్రమము 6-30 గ్రామసీమ వ్యవసాయ దారులనుండి లేఖ గీతావలి: కె-కుమార స్వామి వార్తలు: అభిప్రాయములు బజారుధరలు, వాతావరణము 7-00 తె-వా, 7-15 గ్రామసీమ ఆరోగ్య విషయములపై శ్రోతల ఉత్తరాలకు జవాబులు గీతావలి: కె-కుమారస్వామి 7 30 ప్రసంగము (హిందీ) 7-45 ఆల్ కాంత్రిమిలా శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-50 జకీర్ అలీ : గీత్, ఠుమల్ 8-00 బాపూరావ్ జోషీ: ఖయాల్ కేదార్ విలంబిత్ (ఏక్‌తాల్) దృత్ తీన్‌తాల్) 8-30 వి- అంకయ్య 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఇన్సా రూపకము (ఉ) రచన : రషీద్ ఖ్వాజేషీ 10-00 బాపూరావ్ జోషీ.ఖయాల్ మియాకీ తుల్హార్ (విలంబిత్, దృత్) 10-30 ప్రసారసమాప్తి.

అందరి అనుభవమువల్ల దృఢపడినది

ఏమన "జిందా తిలస్మాత్" కోళ్ళ రోగములపై కూడ అమోఘమైన పని చేయగలదు. ఈక్రింద వ్రాయబడిన ఒకరి ఉత్తరముద్వారా కోళ్ళ రోగములు 'జిందా తిలస్మాత్' వాడకం వలన ఎద్విధముగా కోళ్ళను మృత్యుముఖమునుండి రక్షింపబడెను మీకు తెలియగలదు.

శ్రీమాన్‌గారికి, నమస్తే !

మీ ఔషధము మనుష్యుల రోగములపై అమోఘముగా పని చేయగలదనుట నిర్వివాదాంశము. ఈ విషయమై మీరు తగు ప్రచారముకూడ చేయుచున్నారు. కాని నా అనుభవమువల్ల ఈ ఔషధము ఇతర జీవులపై కూడ పని చేయగలదని తేలినది. నావద్ద 20 కోళ్ళవరకు కలవు, ఇవన్ని రోగగ్రస్తములైనందున పశువైద్యులకు చూపించగా తగు చికిత్స చేసినను ఏలాటి లాభము అగపడలేదు. మనుష్యులకు కలరా సోకునట్లు కోళ్ళకు కూడ సోకగలదు. ఈ రోగము నుండి 100 కోళ్ళ సంఖ్యలో 5 మాత్రము బ్రతుకగలవు. కోళ్ళు నీళ్ళమాదిరిగా తెల్లటి బైలు విసర్జించుచు వాంతి చేసికొనిన ఇదియే కోళ్ళ కలరాగా భావించవలెను. దీనిని పశువైద్య శాస్త్రవేత్తలు రాణీఖేత్ అందురు. ఇట్టి కోళ్ళకు ఎల్లగడ్డ రసములో జిందా తిలస్మాత్ రెండు చుక్కలు కలిపి వాడిన కోడి నిజముగా ఆరోగ్యమగును. నా 20 కోళ్లలో 15 కోళ్ళు బ్రతికినవి. కావున కోళ్ళ పెంపకములో అభిరుచిగలవారికి తమ కోళ్ళు నష్టపడకుండ ఈ జిందా తిలస్మాత్‌వల్ల లాభపడుదురని నా అనుభవమువల్ల తేలినది. ఈ విషయము నాపేర పత్రికల ద్వారా ప్రకటించగలరు. నా అడ్రసు క్రింద గలదు.

సర్కిపాల్ శాల్వన్ - బీతల్‌పూర్ - బిలాస్పూర్ జిల్లా (ఎం. పి)

కోళ్ళపెంచు అభిరుచిగల

వారికి ఈ శుభవార్త తెల్పుచున్నాము. ఒక తచ్చుపెలగల అమోఘకరమైన ఈ జిందా తిలస్మాత్ ఎళ్ళవేళల ఎల్లదోట్ల ప్రతి దుకాణములో దొరుకును లేక ఈ క్రింది అడ్రసుకు వ్రాసి తెప్పించుకొనుడు.

— కారానా జిందాతిలస్మాత్ హైద్రాబాద్ (దక్షిణ)

జమ్మి వారి లివర్ క్యూర్

ఇన్‌ఫెక్షన్ లివర్ అండ్ స్లీపన్ వ్యాధులకు

మా ఖాతాదార్ల అనుకూలత లాభముకొరకుమా డాక్టరు ప్రతి నెల తప్పకుండా సంప్రదింపుల కొరకు ఈ క్రింద చెప్పబడిన ప్రదేశములలో వారి ఎరుట తెలుపబడిన సమయములలోనుండు దొరుకగలరు.

నోటు.— ప్రతి ప్రదేశమునందు } ఉ॥ 9 నుండి 11 గం॥ మాత్రమే.
సంప్రదించవలసిన వేళలు } సా॥ 3 నుండి 5 గం॥ ,,

స్థలము.	తేది.	అడ్రసు.
కొనాలి.	12 వ (ఎ. యమ్)	కన్యకాపరమేశ్వరి దేవస్థానము.
గుంటూరు.	14 వ (ఎ యమ్)	మెడికల్ స్టోర్సు, కొత్తపేట
మచిలీపట్నము	16 వ (ఎ. యమ్.)	ఆనంద పార్మసి కెమిస్టు మెయిన్‌రోడ్.
రాజమహేంద్రవరము.	19 వ (ఎ. యమ్)	ఈశ్వర్ బాస్ అండ్ కం. మెయిన్‌రోడ్.
భీమవరం.	20 వ (ఎ. యమ్.)	ప్రసాద్ సన్స్ అండ్ కం. కెమిస్టు.
బాపట్లూర్.	ప్రతినెల ఆఖరి ఆదివారము	ఆంధ్ర డ్రమెటిక్ అండ్ లిటరరీ సొసైటీ, నక్కా. ఎ. యమ్. అండ్ పి యమ్.
ఖరగ్‌పూర్:	4 వ ఎ. యమ్.	యునైటెడ్ మెడికల్ స్టోర్ అండ్ పి యమ్. కెమిస్టు అండ్ డ్రగ్గిస్టు, రైల్వే మార్కెట్.

జమ్మి వెంకట రమణయ్య అండ్ సన్స్

హెడ్ ఆఫీసు: మద్రాసు.

బ్రాంచీలు:

ఓరుగంటి వారి వీధి విజయనగరం సిటి	132/1, హోసింగ్ రోడ్ కలకత్తా.	విజయవాడ.

గమనిక:- మా విజయవాడ బ్రాంచీ నూతన ప్రదేశమునకు, 15 8-56 నుండి ఈ క్రింది అడ్రసుకు మార్చబడును. కావున మా పోషకులు గమనించగలరని మనవి.

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్
గుండా కృష్ణమూర్తి బిల్డింగ్
17/329, వాగేశ్వరరావు పంతులురోడ్,
గాంధీనగర్ (P. O) విజయవాడ-2.

నేటిరాత్రి అందరు చూడవలసిన చిత్రము. నేటిరాత్రి

అనుపమ వారి

"ముద్దుబిడ్డ"

నటీనటులు: లక్ష్మీరాజ్యం, జమున, సూర్యకాంతం, నాగయ్య, జగ్గయ్య, సి. ఎస్. ఆర్, రమణారెడ్డి, కుటుంబరావు, మాస్టర్ వర్మ.

దర్శకత్వం: తిలక్. సంగీతం: పెండ్యాల.

సాగర్ హైద్రాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్. రాజరాజేశ్వరి వరంగల్.

Cima నవయుగ రిలీజ్.

Edited, Printed Published by N. Narotham Redd M.A. at the Golkonda Publications Ltd, Hyderabad